

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :162 | బుధవారం సెప్టెంబర్ 30,2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

ఢబుల్ ఇంజిన్ సర్కార్..

జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది: చంద్రబాబు

- గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికై 'పల్లె పండుగ 3.0' కింద రూ.11,085 కోట్ల నిధులను కేటాయించారు.

రామాపురం: కేంద్రం అండతో రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని, డబుల్ ఇంజిన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా రామాపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

"పల్లె పండుగ 3.0 కోసం రూ.11,085 కోట్ల నిధులు కేటాయిస్తున్నాం. మన పల్లెల్లో కొత్త వెలుగులు వస్తాయి. పవన్ కల్యాణ్.. గ్రామీణాభివృద్ధిశాఖలో అనేక మార్పులు తెచ్చారు. పంచాయతీరాజ్‌శాఖలో పలు కార్యక్రమాలు చేపట్టి నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ప్రతి గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు, వీధిలైట్లు ఏర్పాటు చేశాం. ఉదయగిరి నుంచి పల్లెల్లో నవోదయానికి నాంది పలికాం.

పేజ 2లో ▶



పాక్‌లో భగత్‌సింగ్ జయంతి వేడుక

పాకిస్థాన్‌లోని పంజాబ్‌లో సోమవారం స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.



లాహోర్ హైకోర్టు బార్ అసోసియేషన్‌కు చెందిన డెమోక్రటిక్ లాన్‌లో భగత్‌సింగ్ స్మారక ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. భారత ఉపఖండ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో భగత్‌సింగ్ చేసిన పోరాటం ఒక ముఖ్య ఘట్టమని ఫౌండేషన్ ఛైర్మన్ ఇంతియాజ్ రషీద్ ఖురేషీ అన్నారు. భగత్‌సింగ్ ధైర్యం, రాజకీయ అవగాహన, త్యాగం యువతరాలకు ఇప్పటికీ స్ఫూర్తినందిస్తున్నాయని ఆయన తెలిపారు.

2లో

ఫిజికల్ స్టాకింగ్ కంటే సైబర్ స్టాకింగ్ ఎక్కువైంది

ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ

- మానసిక బలం కూడా అవసరం
- హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన
- మెడికో విద్యార్థుల ఆత్మహత్యలు కలచివేస్తున్నాయి..

వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి వాటిపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఎస్వీ విశ్వవిద్యాలయంలో 'స్టాకింగ్ నివారణ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. ఒక నంబర్‌ను బ్లాక్ చేసినా మరో నంబర్ నుంచి పదేపదే కాల్స్, మెసేజ్‌లు చేయడం కూడా స్టాకింగ్‌లో భాగమేనన్నారు. అనుమతి లేకుండా గిఫ్ట్‌లు, బొకేలు పంపడం, మహిళల డీపీలు, ఫొటోలతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించడం, వ్యక్తిగత ఫొటోలు, సమాచారాన్ని దుర్వినియోగం చేసి వేధించడం వంటి చర్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పరిచయం పెంచుకుని నిరంతరం సంప్రదించడం, వెంటపడటం వంటి ఘటనలను తొలిదశలోనే గుర్తించాలని సూచించారు.

పేజ 2లో ▶

పల్లె పండుగ 3.0తో గ్రామాల రూపురేఖలు మారతాయి:

- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల రూపురేఖలు మారతాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జిల్లాలో పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. రెండేళ్లలో పల్లె పండుగ, జల్‌జీవన్ మిషన్ ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీలకు కనీస నిధులు ఇవ్వలేదని విమర్శించారు.

పేజ 2లో ▶

ట్రాఫిక్ చలానా చెల్లించకపోతే కరెంట్ కట్

రవాణాశాఖ అధికారులకు సుప్రీంకోర్టు ఆదేశం

- ఆ జరిమానాలను విద్యుత్ బిల్లులకు జత చేయండి

- వాహన యాజమాన్య హక్కు బదిలీ నిలిపివేయండి

- పదేపదే ఉల్లంఘనలకు పాల్పడితే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు



రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతకు గాను వాహనదారులు, చోదకులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించేలా చేయాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది

2లో

విమాన టికెట్ ధర తగ్గితే రీఫండ్.. మేక్‌మైట్రిప్‌లో ప్రైస్‌డ్రాప్ ప్రొటెక్షన్



మిగతాది 2లో

విమాన ప్రయాణం బుక్ చేసుకునేటప్పుడు టికెట్ ఛార్జీల్లో హెచ్చుతగ్గులు ఉండడం సహజం. అయితే, ప్రయాణానికి ముందు ఛార్జీలు తగ్గితే ఆ మొత్తాన్ని తమ కస్టమర్లకు రీఫండ్ రూపంలో అందించేలా ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీ మేక్‌మైట్రిప్ ప్రైస్ డ్రాప్ ప్రొటెక్షన్ ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. అసలు ఛార్జీకి, తగ్గిన ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రయాణికుడికి వాపస్ చేస్తుంది.మేక్‌మైట్రిప్ ద్వారా డొమెస్టిక్, ఇంటర్నేషనల్ విమానాల్లో వన్-వే, రౌండ్-ట్రిప్ బుకింగ్స్ చేసుకునే ప్రయాణికులకు ఈ సదుపాయం అందుబాటులో ఉంది. టికెట్ బుకింగ్ సమయంలో రీఫండ్ ఆప్షన్ ఎంచుకుని, డొమెస్టిక్ విమానాలకు ఒక్కో వ్యక్తి రూ.229 నుంచి అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్నేషనల్ విమానాలకైతే ఒక్కో వ్యక్తి రూ.349

మోదీని ఎదుర్కోలేక ఈసీ, ఈవీఎంలపై నిందలేస్తారా?: బండి సంజయ్



హైదరాబాద్: ప్రధాని మోదీని ఎదుర్కొనే దమ్ములేక ఎన్నికల సంఘం, ఈవీఎంలపై నిందలేస్తారా? అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలిచినప్పుడు సీడబ్ల్యూసీకి ఈవీఎంలు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. సర్ ప్రకియ వల్లే గెలిచామని కేరళ కాంగ్రెస్ నేతలు ప్రకటించిన విషయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మర్చిపోయిందా? అని నిలదీశారు.సర్ సిబ్బంది అంతా రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? సర్‌లో పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకునే వ్యవస్థ ఉంది.

"మోదీ ఎందుకు రాజీనామా చేయాలి? మూడుసార్లు వరుసగా దేశ ప్రజలు అప్రతిహతంగా గెలిపించినందుకు రాజీనామా చేయాలా? దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనాన్ని, భారతీయుల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నందుకు రాజీనామా చేయాలా? మోదీ ప్రభుత్వాన్ని బ్రిటీష్ పాలనతో పోల్చడం హేయనీయం. భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అపహస్యం చేయడమే.

మరో తుగ్లక్ నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం: కేటీఆర్



హైదరాబాద్: టన్ను రూ.3,800 చొప్పున వచ్చే సింగరేణి బొగ్గును జెన్‌కోకు వద్దని.. టన్ను రూ.9,000కి వచ్చే విదేశీ బొగ్గు దిగుమతికి అంగీకరించడం.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న మరో తుగ్లక్ నిర్ణయమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. ఇదంతా ఎవరి ప్రయోజనం కోసం చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలు ఈ భారాన్ని ఎందుకు మోయాలని ప్రశ్నించారు. "దక్షిణ భారతంలోనే అతిపెద్ద బొగ్గు నిల్వలు తెలంగాణలో ఉన్నాయి. ఏపీ, తమిళనాడు, మహారాష్ట్రలకు బొగ్గును సరఫరా చేసేది సింగరేణి సంస్థే. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో సింగరేణి బొగ్గుతోనే టీఎస్ జెన్‌కో ద్వారా 24 గంటల విద్యుత్ సరఫరాను అందించాం" అని కేటీఆర్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 30,2026

సంపాదకీయం

మంచి కథకు మర్మమేది?



నేటి యువ కథకులు చాలామంది ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య కథా శిల్పం. అద్భుతమైన సామాజిక ఇతివృత్తం తీసుకున్నప్పటికీ, దానిని కళాఖండంగా మలచడంలో తరచుగా తడబడుతున్నారు. దీనికి మూల కారణం కథకు, కథనానికి మధ్య ఉన్న తాత్విక వ్యత్యాసాన్ని సరిగ్గా పట్టుకోలేకపోవడమే.

చాలామంది వర్ధమాన రచయితలు కథ, కథనం రెండూ ఒకటే అనుకుంటారు. కానీ సాహిత్య సిద్ధాంతాల ప్రకారం ఈ రెండింటికి మధ్య చాలా సూక్ష్మమైన, స్పష్టమైన వ్యత్యాసం ఉంది. ఆంగ్ల నవలా రచయిత, విమర్శకుడు ఇ.ఎమ్. ఫోర్‌స్టర్ తన గ్రంథం 'ూంజూవష్ం శీట్ ష్ట్రవ చీశీజవశ్రీ'లో ఈ రెంటి గురించి ఒక మంచి నిర్వచనం ఇస్తాడు: 'రాజు చనిపోయాడు, ఆ తర్వాత రాణి చనిపోయింది' అనడంలో కేవలం కాలక్రమం మాత్రమే ఉంది. ఇది ఒకదాని తర్వాత ఒకటి జరిగిన సంఘటనల సమాహారం. దీనిని ఫోర్‌స్టర్ 'కథ' అంటాడు. 'రాజు చనిపోయాడు, ఆ వియోగాన్ని తట్టుకోలేక గుండె పగిలి రాణి చనిపోయింది' అన్నప్పుడు అక్కడ కార్య--కారణ సంబంధం ఉంది. ఫోర్‌స్టర్ దీనిని 'కథనం' అన్నాడు.

అనగా, కథ అనేది భౌతికంగా జరిగే సంఘటనల సమూహం అయితే, కథనం అనేది ఆ సంఘటనల వల్ల పాత్రల అంతరంగంలో వచ్చే భావోద్వేగ, మానసిక పరిణామాల క్రమం. కథలో పాఠకుడు 'తర్వాత ఏమవుతుంది?' అని ఆత్రపడితే, కథనంలో 'ఎందుకిలా జరిగింది? ఆ పాత్ర మానసిక స్థితి ఏమవుతుంది?' అని ఆలోచిస్తాడు. తెలుగు కథా సాహిత్యంలో ఈ శిల్పాన్ని అత్యద్భుతంగా ప్రదర్శించిన ఒక కథ పాలగుమ్మి పద్మరాజు 'గాలివాన'. ఒక రైలు ప్రయాణం, గాలివాన, ఒక పెద్దమనిషి ఒక బిచ్చగత్తెతో రాత్రి గడపడం, ఉదయానికి ఆమె చనిపోవడం అనేది కేవలం పైకి కనిపించే కథ. కానీ ఆ పెద్దమనిషి అహంకారమూ, హోదా పట్ల అతనికి ఉన్న గర్వమూ ప్రకృతి సృష్టించిన భీభత్సం ముందు ఎలా తుడిచిపెట్టుకు పోయాయి, ఒక అనామక బిచ్చగత్తె చావు అతనిలో ఎలాంటి తాత్విక శూన్యాన్ని సృష్టించిందీ అన్నది అసలు కథనం. ఆ పాత్రలోని మానసిక పతనమే ఈ కథను విశ్వస్థాయికి తీసుకు వెళ్లింది. రచయితలు కేవలం సంఘటనల మీద కాకుండా, ఆ సంఘటనలు పాత్రల మీద చూపే మానసిక ప్రభావం మీద కూడా దృష్టి పెట్టాలి.

కథ ప్రారంభం పాఠకుడిని కథలోకి లాగే అయస్కాంతం లాంటిది. పాత తరంలో వలె వాతావరణ వర్ణనలతో, పాత్రల పరిచయాలతో కథ మొదలుపెడితే చదివే ఓపిక ఆధునిక యంత్ర యుగంలో క్షణక్షణానికీ మారుతున్న సమాజంలోని పాఠకుడికి లేదు. అతడిని మొదటి వాక్యంలోనే ఉలిక్కిపడేలా చేయాలి. ఈ టెక్నిక్‌ను ప్రపంచ సాహిత్యంలో 'ఇన్ మీడియా రేస్' (×అ వీవనఱు =వం) అంటారు. లాటిన్ భాషలో దీని అర్థం 'సంఘటనల మధ్యలో,' అని. పాత్రల గతాన్ని, వాతావరణాన్ని పేజీల కొద్దీ వర్ణించకుండా, నేరుగా సంఘర్షణ జరుగుతున్న ఒక ఉత్కంఠభరితమైన సన్నివేశంతో కథను మొదలుపెట్టి, నేపథ్యాన్ని నెమ్మదిగా ఫ్లాష్‌బ్యాక్‌ల ద్వారా కథనంలో ఇచ్చుకుంటూ పోవాలి. తెలుగులో ఈ శిల్పాన్ని సమర్థవంతంగా ప్రయోగించిన దిట్ట రాచకొండ విశ్వనాథశాస్త్రి. చట్టం, న్యాయస్థానాలు సామాన్యుడిని ఎలా వేధిస్తాయో చెప్పే ఆయన కథలు ఒక పెద్ద ఏక్షన్ దృశ్యంతోనో, తీవ్రమైన వాగ్వాదంతోనో పిడుగుపాటులా మొదలవుతాయి. కొడవటిగంటి కుటుంబరావు కథల ప్రారంభాలు కూడా పదునుగా ఉంటాయి. ఒక వస్తువు తాకట్టు పెట్టడం లాంటి మధ్యతరగతి జీవితాల్లోని ఆర్థిక ఇబ్బందులతోనో, లేక పోస్ట్‌మెన్ తెచ్చిన ఉత్తరం తేవడం తోనో మొదలవుతాయి. పాత్రల మామూలు దినచర్యను తలకిందులు చేసే ఈ ఉత్ప్రేరకం ఎంత బలంగా ఉంటే కథనం అంత వేగంగా పరిగెడుతుంది.కథనంలో మానసిక సంఘర్షణను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిన రచయితలలో చలం అగ్రగణ్యుడు. సామాజిక తిరుగుబాటుదారుడిగానే గాక, ఆధునిక తెలుగు కథకు మానసిక విశ్లేషణ అనే ఆయుధాన్ని అందించిన అద్భుతమైన కథా శిల్పి ఆయన. చలం కథల్లోని ప్లాట్ భౌతిక సంఘటనల చుట్టూ తిరగదు, ఆయన కథల్లో యుద్ధమంతా మనిషి మెదడులో, ముఖ్యంగా స్త్రీ అంతరంగంలో జరుగుతుంది. పితృస్వామ్య వ్యవస్థ ఏర్పాటు చేసిన నకిలీ నైతికతకు, స్త్రీ సహజమైన శరీర, మానసిక అవసరాలకు మధ్య జరిగే ఘర్షణే ఆయన చాలా రచనల్లోని ప్లాట్. 'ఓ పువ్వు పూసింది' లాంటి కథల్లో ఉత్ప్రేరకం ఏమిటి? ఒక పల్లెటూరి వాతావరణంలో, తనలో మొగ్గతొడుగుతున్న యవ్వనాన్ని ఆ పాత్ర అర్థం చేసుకోవడం. ఇక్కడ పోరాటం అంతా సమాజం గీసిన గీతకు, ఆమెలో రగులుతున్న స్వేచ్ఛాకాంక్షకు మధ్యనే. కథనంలో మలుపులు భౌతికం కావు, మానసికం. వివాహ వ్యవస్థ వెనుక బానిసత్వాన్ని చలం అత్యంత పదునైన సంభాషణల ద్వారా ఆవిష్కరించారు. చలం రాసిన 'భార్య' కథలో కూడా పాత్రలు మాట్లాడుకునే మాటల్లో కన్నా, వాళ్ల మౌనంలో, వాళ్ల ప్రవర్తనలో దాగి ఉన్న సబ్‌టెక్స్ట్ బలంగా ఉంటుంది. భర్తకు భార్య మీద ఉన్నది ప్రేమా లేక యాజమాన్య హక్కా అన్న ప్రశ్నను పాఠకుడి ముందు విసురుతాడు చలం. కథనంలో విలన్ బయట ఎక్కడో కత్తులు పట్టుకుని ఉండడు, వ్యవస్థ రూపంలో, సాంప్రదాయం పేరుతో పాత్రల మనసుల్లోనే తిష్ట వేసుకుని ఉంటాడు. పాత్ర తనలోని భయాన్ని జయించి, ఆ అదృశ్య విలన్‌పై తిరుగుబాటు చేయడమే చలం కథాశిల్పపు పరాకాష్ఠ.

కథ ముందుకు సాగాలంటే సంభాషణలు కేవలం సమాచారాన్ని ఇచ్చేవిగా గాక, పాత్ర సామాజిక నేపథ్యాన్ని వెల్లడి చేసేవై ఉండాలి. సింగమనేని నారాయణ, మధురాంతకం రాజారాంల రాయలసీమ కథల్లోని పాత్రల భాష వాళ్ల మట్టి వాసనను మోసుకొస్తుంది. రాయలసీమ కరువు, రైతుల బతుకుపోరాటం వాళ్ల సంభాషణల్లోని వెటకారంలో కనిపిస్తుంది. వాళ్లు ఎదుటివాళ్లతో మాట్లాడుతున్నట్లే ఉంటూనే తమ ఖర్మను తాము తిట్టుకుంటారు. అలాగే కాళీపట్నం రామారావు కథ 'యజ్ఞం'లో అప్పలరాముడు మాట్లాడే మాటల్లో ఒక జీతగాడి నిస్సహాయత ఎంత ఉందో, గోపన్న మాటల్లో దొరల వ్యవస్థ మీద ఒక అగ్నిపర్వతం బద్దలయ్యే సూచన అంత బలంగా ఉంటుంది. సంభాషణల్లో ఎప్పుడూ ఒక వాగ్వాదం లేదా వైరుధ్యం ఉండాలి. ఇద్దరు పాత్రలు ఒకరితో ఒకరు ఎప్పుడూ ఏకీభవిస్తూనే ఉంటే అక్కడ నాటకీయత చనిపోతుంది.అద్భుతమైన కథకుడు పాఠకుడి మెదడును శాసించగలడు. రచయిత సృష్టించే ప్రతి మలుపు, ప్రతి ఉత్కంఠ పాఠకుడి శరీరంలో కొన్ని రసాయన మార్పులను తీసుకురాగలదు. కథ ప్రారంభంలో సమస్య ఎదురవగానే పాఠకుడిలో పుట్టే ఆందోళన, పాత్ర కష్టాలు పడుతున్నప్పుడు పుట్టే సహానుభూతి, కథ చివర్లో సమస్య పరిష్కారమైనప్పుడు కలిగే తాత్విక ప్రశాంతత -- ఈ మూడింటిని బ్యాలెన్స్ చేయడమే గొప్ప రచయిత లక్షణం.

పాఠకుడు ఎక్కడ బోర్ ఫీల్ అవుతాడో రచయితకు తెలియాలి. ఉదాహరణకు, రచయిత కథలో పాత్రల బాధను చెప్పడానికి సుదీర్ఘమైన ఉపన్యాసాలు ఇస్తే పాఠకుడు విసుక్కుంటాడు. అదే ఆ పాత్ర నిశ్శబ్దంగా రాత్రి పూట ఎవరికీ కనపడకుండా కన్నీళ్లు తుడుచుకుంటున్న దృశ్యాన్ని ఒక వాక్యంలో చూపిస్తే, పాఠకుడు కదిలిపోతాడు. దీన్నే సిద్ధాంతపరంగా 'చూపించు, చెప్పొద్దు' అంటారు. పాత్రకు ఒక బాహ్య లక్ష్యం ఉండొచ్చు. ఉదాహరణకు, ఒక అప్పు తీర్చడమో లేదా ఒక ఉద్యోగం సాధించడమో. కానీ కథనం ముగిసేసరికి, ఆ భౌతికమైన లక్ష్యం కంటే ముఖ్యమైన ఒక అంతర్గత అవసరాన్ని (ప్రేమ, ఆత్మగౌరవం లాంటివి) పాత్ర సాధించుకుంటుంది. ఇదే కథకు ఆత్మ.ఔత్సాహిక సృజనకారులు, యువ రచయితలు ఈ నైపుణ్యాలను ఔపోసన పట్టాలి. కథ అనేది ఒక నిర్మాణ కళ. దానికి పునాదులు, గోడలు, అలంకరణ అన్నీ సరైన పాళ్లలో ఉండాలి. 'ఇన్ మీడియా రేస్' టెక్నిక్‌తో కథను వేగంగా ప్రారంభించి, బలమైన ప్రేరేపిత సంఘటనతో కథనాన్ని ఉరుకులు పెట్టించి, పాత్రల అంతర్గత, బాహ్య సంఘర్షణలతో ఉత్కంఠ రేపి, ఒక దార్శనికమైన ముగింపును ఇవ్వగలిగితే... ఆ కథ కాల పరీక్షను నిలిచి గెలుస్తుంది.

జీవితాన్ని ఎంత లోతుగా పరిశీలిస్తామో, కథా శిల్పం అంత పదును దేలుతుంది. సంఘటనల వెనుక ఉన్న కార్య కారణ సంబంధాలను విశ్లేషించే దృక్పథం, పాత్రల అంతరంగాన్ని ఆవిష్కరించే మనస్తత్వ విశ్లేషణ, పాఠకుడిని కట్టిపడేసే కథా వక్రరేఖ -- ఈ మూడూ సమపాళ్లలో కలిసినప్పుడు తెలుగు కథ ఖండాంతరాలు దాటి విశ్వసాహిత్య వేదిక మీద సగర్వంగా నిలబడుతుంది. రచయితలు కేవలం అక్షరాలను పేర్చే కార్మికులు కాదు, వారు సమాజపు అంతరంగాన్ని శోధించే దార్శనికులు!

ఎడిటర్ చైతన్య

మోదీని ఎదుర్కోలేక ఈసీ, ఈవీఎంలపై నిందలేస్తారా?: బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రధాని మోదీని ఎదుర్కొనే దమ్ములేక ఎన్నికల సంఘం, ఈవీఎంలపై నిందలేస్తారా? అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలిచినప్పుడు సీడబ్ల్యూసీకి ఈవీఎంలు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. సర్ ప్రకియ వల్లే గెలిచామని కేరళ కాంగ్రెస్ నేతలు ప్రకటించిన విషయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మర్చిపోయిందా? అని నిలదీశారు.

"మోదీ ఎందుకు రాజీనామా చేయాలి? మూడుసార్లు వరుసగా దేశ ప్రజలు అప్రతిహతంగా గెలిపించినందుకు రాజీనామా చేయాలా? దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనాన్ని, భారతీయుల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నందుకు రాజీనామా చేయాలా? మోదీ ప్రభుత్వాన్ని బ్రిటీష్ పాలనతో పోల్చడం హేయనీయం. భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడమే.

సర్ సిబ్బంది అంతా రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? సర్‌లో పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకునే వ్యవస్థ ఉంది. కేంద్రంపై నెపం నెట్టడం దుర్మార్గం. ఇటలీ మూలాలున్న కాంగ్రెస్ నేతలకు భారత ప్రజాస్వామ్యమంటే చులకన. సర్ కొత్త ప్రక్రియ కానేకాదు. గతంలోనూ నిర్వహించారు. సుప్రీంకోర్టు కూడా దీన్ని సమర్థించింది.

ఎన్నికల్లో ఎవరు గెలవాలనేది ప్రజలు నిర్ణయిస్తారు. ఎన్నికల్లో ఎవరు ఓటు వేయాలనేది చట్టబద్ధమైన ఓటరు జాబితా నిర్ణయిస్తుంది. ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైనదైతే.. ఓటరు జాబితా కూడా అంతే పవిత్రంగా ఉండాల్సిందే. సర్ ప్రక్రియతో ఎన్నికల సంఘం చేసిన తప్పేమిటి? ఆధారాలుంటే బయటపెట్టండి" అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

విమాన టికెట్ ధర తగ్గితే రీఫండ్.. మెక్‌మైట్రిప్‌లో ప్రైస్‌డ్రాప్ ప్రొటెక్షన్

మొదటిపేజీ తరువాయి

విమాన ప్రయాణం బుక్ చేసుకునేటప్పుడు టికెట్ ఛార్జీల్లో హెచ్చుతగ్గులు ఉండడం సహజం. అయితే, ప్రయాణానికి ముందు ఛార్జీలు తగ్గితే ఆ మొత్తాన్ని తమ కస్టమర్లకు రీఫండ్ రూపంలో అందించేలా ప్రముఖ ఆన్‌లైన్ ట్రావెల్ కంపెనీ మేక్‌మైట్రిప్ ప్రైస్ డ్రాప్ ప్రొటెక్షన్ ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. అసలు ఛార్జీకి, తగ్గిన ధరకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రయాణికుడికి వాపస్ చేస్తుంది.

మేక్‌మైట్రిప్ ద్వారా డొమెస్టిక్, ఇంటర్నేషనల్ విమానాల్లో వన్-వే, రౌండ్-ట్రిప్ బుకింగ్స్ చేసుకునే ప్రయాణికులకు ఈ సదుపాయం అందుబాటులో ఉంది. టికెట్ బుకింగ్ సమయంలో రీఫండ్ ఆప్షన్ ఎంచుకుని, డొమెస్టిక్ విమానాలకు ఒక్కో వ్యక్తి రూ.229 నుంచి అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇంటర్నేషనల్ విమానాలకైతే ఒక్కో వ్యక్తి రూ.349 నుంచి ఛార్జీలు చెల్లించాలి.

బుకింగ్ సమయం నుంచి విమానం బయలుదేరడానికి ఆరు గంటల ముందు వరకు టికెట్ ధరలను ట్రాక్ చేస్తారు. ఒకవేళ ధర తగ్గితే ప్రయాణికుడికి సమాచారం ఇస్తారు. ట్రిప్ పూర్తయిన తర్వాత రియల్ పేమెంట్‌కు, తగ్గిన ధరకు ఉన్న వ్యత్యాసాన్ని పరిగణనలోకి తీసుకుని ఆ డబ్బులు వెనక్కు ఇస్తారు. డొమెస్టిక్ వన్-వే బుకింగ్స్‌కు గరిష్ఠంగా రూ.2,500, రౌండ్-ట్రిప్‌నకు రూ.5వేలు చెల్లిస్తారు. అలాగే ఇంటర్నేషనల్ వన్-వేకి గరిష్ఠంగా రూ.3 వేలు, రౌండ్-ట్రిప్‌నకు గరిష్ఠంగా రూ.6వేల వరకు లభిస్తుంది.

స్పామ్ కాల్స్‌పై టెల్కోలకు ట్రాయ్ కీలక ఆదేశాలు

ఫ్లిప్‌కార్ట్‌కు చెందిన ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫాం క్లియర్‌ట్రిప్ కూడా హాలిడే ప్యాకేజీల కోసం ప్రైస్‌బీట్ ఆఫర్‌ను పరిచయం చేసింది. మీరు బుక్ చేసుకున్న ఫ్లైట్స్, హోటల్స్, యాక్టివిటీస్, ట్రాన్స్‌ఫర్స్ వేరే చోట తక్కువ ధరకు దొరికితే.. నిబంధనల ప్రకారం ఆ ధరలను తగ్గిస్తుంది. ఇవేకాకుండా హ్యాపీఫేర్స్, గోయిబిబో, ఈజ్ మై ట్రిప్ వంటి ఇతర ఆన్‌లైన్ ట్రావెల్ ప్లాట్‌ఫాంలు కూడా తమ నిబంధనల ప్రకారం ప్రయాణికులకు తిరిగి చెల్లించే సదుపాయాలను కల్పిస్తున్నాయి.ం

పల్లె పండుగ 3.0తో గ్రామాల రూపురేఖలు మారతాయి: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు, సెప్టెంబర్ 29: పల్లె పండుగ 3.0 ద్వారా గ్రామాల రూపురేఖలు మారతాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జిల్లాలో పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పవన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. రెండేళ్లలో పల్లె పండుగ, జల్‌జీవన్ మిషన్ ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో పంచాయతీలకు కనీస నిధులు ఇవ్వలేదని విమర్శించారు. సీఎం చంద్రబాబు నాయుడు అండతో పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేశామని చెప్పుకొచ్చారు.

కూటమి ప్రభుత్వం వచ్చాక రోడ్లు, మినీ గోకులాలు, ఫామ్‌పాండ్స్ నిర్మించామని పవన్ వెల్లడించారు. మారుమూల తండాలకు కూడా రోడ్లు వేశామన్నారు. 2024 తర్వాత పల్లెల్లో అభివృద్ధి వేగంగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. అమరజీవి జలధార ద్వారా అనేక ప్రాంతాలకు తాగునీరు ఇస్తున్నామని తెలిపారు.161 గ్రామీణ నియోజకవర్గాల్లో డొంక రోడ్లు నిర్మిస్తున్నాని చెప్పారు. రాష్ట్రాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం చాలా ముఖ్యమని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో పల్లె పండుగ విజయవంతమైందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

గ్రామ స్వరాజ్యమే దేశ ప్రగతికి పట్టుకొమ్మ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

డబుల్ ఇంజిన్ సర్కార్.. జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది: చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

రామాపురం: కేంద్రం అండతో రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని, డబుల్ ఇంజిన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా రామాపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు."పల్లె పండుగ 3.0 కోసం రూ.11,085 కోట్ల నిధులు కేటాయిస్తున్నాం. మన పల్లెల్లో కొత్త వెలుగులు వస్తాయి. పవన్ కల్యాణ్.. గ్రామీణాభివృద్ధిశాఖలో అనేక మార్పులు తెచ్చారు. పంచాయతీరాజ్‌శాఖలో పలు కార్యక్రమాలు చేపట్టి నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ప్రతి గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు, వీధిలైట్లు ఏర్పాటు చేశాం. ఉదయగిరి నుంచి పల్లెల్లో నవోదయానికి నాంది పలికాం. గ్రామాల్లో పేదరికం తగ్గించేందుకు అనేక చర్యలు చేపట్టాం.ఉదయగిరి నియోజకవర్గం.. పండ్లతోటల హబ్‌గా మారుతుంది. రెండేళ్ల క్రితం ఉన్న పరిస్థితులు మీరంతా గుర్తుంచుకోవాలి. సూపర్‌సిక్స్ హామీలిచ్చి మాట నిలబెట్టుకున్నాం. అనేక కష్టాలున్నా తట్టుకుని పలు పథకాలు అమలు చేస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి ద్వారా మహిళలకు అండగా నిలిచాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం. స్థానిక సంస్థల్లో మాకు అండగా నిలిచేందుకు మీరంతా సిద్ధంగా ఉన్నారు" అని సీఎం అన్నారు.

ట్రాఫిక్ చలానా చెల్లించకపోతే కరెంట్ కట్

మొదటిపేజీ తరువాయి

రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతకు గాను వాహనదారులు, చోదకులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించేలా చేయాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఇప్పటివరకూ ఈ-చలాన్ల రూపంలో విధించిన జరిమానాల్లో ఇంకా రూ.20వేల కోట్లు వసూలుకాని విషయాన్ని గుర్తు చేస్తూ కఠిన చర్యలకు ఆదేశించింది. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై 2012లో దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. ఎలక్ట్రానిక్ మానిటరింగ్ నిబంధనలు అమల్లోకి వచ్చిన తర్వాత రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు రూ.45వేల కోట్ల విలువైన చలానాలు జారీచేయగా ఇప్పటివరకు రూ.25వేల కోట్లు మాత్రమే వసూలు చేసినట్లు కోర్టు సహాయకుడు(అమికస్ క్యూరీ) తెలిపిన విషయాన్ని ధర్మాసనం గుర్తు చేసింది.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనులకు జారీ అయిన చలాన్లను నెలవారీ విద్యుత్తు బిల్లులో చేర్చి వసూలుచేయాలని ఆదేశించింది. విద్యుత్తు బిల్లు చెల్లించకపోతే విద్యుత్తు సరఫరా కట్ చేస్తారు కాబట్టి జరిమానా కచ్చితంగా చెల్లిస్తారని అభిప్రాయపడింది. ఈ-చలానా బకాయిలు చెల్లించని వాహనాలకు ఆన్‌లైన్ సేవలు నిలిపివేయాలి. ఆర్‌సీల పునరుద్ధరణ, డూప్లికేట్ ఆర్‌సీల జారీ, యజమాని చిరునామా అప్‌డేషన్‌లాంటి సేవలు నిషేధించాలి. ఫిట్‌నెస్ సర్టిఫికెట్లూ జారీ చేయొద్దు. వాహన స్వాధీనానికి చర్యలు తీసుకోవాలి.ఎక్కువసార్లు ఉల్లంఘనలకు పాల్పడిన వారి డ్రైవింగ్ లైసెన్స్/రెన్యూవల్‌ను రద్దు చేయాలి.రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రభుత్వాలు మోటారు వాహనాల చట్టంలోని నిబంధనల అమలు కోసం తీసుకోబోతున్న చర్యల గురించి నిర్దిష్టమైన గడువులతో అఫిడవిట్ దాఖలుచేయాలి.నిబంధనలు అమలుచేయని అధికారుల విషయంలో ఏం చేయాలనేది నిర్ణయించడంలో అమికస్‌క్యూరీ సమర్పించే నివేదికే అత్యంత కీలకమని జస్టిస్ పార్దీవాలా పేర్కొన్నారు.

ఫిజికల్ స్టాకింగ్ కంటే సైబర్ స్టాకింగ్ ఎక్కువైంది: రాయపాటి శైలజ

మొదటిపేజీ తరువాయి

తిరుపతి: ఒకప్పుడు ఫిజికల్ స్టాకింగ్ ఎక్కువగా ఉండేదని.. ప్రస్తుతం సాంకేతికత వినియోగం పెరగడంతో సైబర్ స్టాకింగ్ ఎక్కువవుతోందని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. సోషల్ మీడియా, ఫోన్‌లు, మెసేజ్‌ల ద్వారా మహిళలను ఇబ్బంది పెట్టడం, వెంటపడటం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి వాటిపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఎస్వీ విశ్వవిద్యాలయంలో 'స్టాకింగ్ నివారణ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. ఒక నంబర్‌ను బ్లాక్ చేసినా మరో నంబర్ నుంచి పదేపదే కాల్స్, మెసేజ్‌లు చేయడం కూడా స్టాకింగ్‌లో భాగమేనన్నారు. అనుమతి లేకుండా గిఫ్ట్‌లు, బొకేలు పంపడం, మహిళల డీపీలు, ఫొటోలతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించడం, వ్యక్తిగత ఫొటోలు, సమాచారాన్ని దుర్వినియోగం చేసి వేధించడం వంటి చర్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పరిచయం పెంచుకుని నిరంతరం సంప్రదించడం, వెంటపడటం వంటి ఘటనలను తొలిదశలోనే గుర్తించాలని సూచించారు.

మానసిక బలం కూడా అవసరం

మహిళల భద్రతకు చట్టాలు, పోలీసు వ్యవస్థతో పాటు మానసిక బలం కూడా అవసరమని శైలజ అన్నారు. వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు చెప్పాలని సూచించారు. 'సమాజం ఏమనుకుంటుందో.. బంధువులు ఏమంటారో' అనే ఆలోచనతో సమస్యను దాచిపెట్టకూడదన్నారు. సమస్యను ముందుగానే గుర్తించి ఫిర్యాదు చేస్తే మరింత తీవ్రం కాకుండా

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 30,2026

టీజీఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదు

హైదరాబాద్ సెప్టెంబర్ 29 జన తెలంగాణ

12,044 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌తో కొత్త రికార్డు రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చుతున్న విద్యుత్ సంస్థలు

తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) పరిధిలో విద్యుత్ డిమాండ్ కొత్త గరిష్ట స్థాయికి చేరుకుంది. నేడు మధ్యాహ్నం 3:52 గంటలకు 12,044 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదై సంస్థ చరిత్రలోనే సరికొత్త రికార్డు నమోదైంది.

ఇంతకుముందు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నమోదైన గరిష్ట విద్యుత్ డిమాండ్ 11,828 మెగావాట్లు, ఇది సెప్టెంబర్ 11, 2026న మధ్యాహ్నం 12:44 గంటలకు నమోదైంది. తాజాగా నమోదైన డిమాండ్‌తో ఆ రికార్డు అధిగమించబడింది.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సెప్టెంబర్ 28న 4,072 మెగావాట్ల గరిష్ట డిమాండ్ సాయంత్రం 6:42 గంటలకు నమోదవగా, 82.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటివరకు నమోదైన గరిష్ట డిమాండ్ 4,782 మెగావాట్లు, ఇది మే 22, 2026న సాయంత్రం 3:33 గంటలకు నమోదైంది. అదే రోజున 101.07 మిలియన్ యూనిట్ల గరిష్ట విద్యుత్ వినియోగం కూడా నమోదైంది.

తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కూడా విద్యుత్ డిమాండ్



గణనీయంగా పెరుగుతోంది. తెలంగాణ ట్రాన్స్‌కో స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఎస్ఎల్‌డీసీ) వివరాల ప్రకారం సెప్టెంబర్ 28న రాష్ట్రంలో 19,133 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ మధ్యాహ్నం 12:56 గంటలకు నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 326.70 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రాష్ట్రంలో నమోదైన గరిష్ట విద్యుత్ డిమాండ్ 19,543 మెగావాట్లు, ఇది సెప్టెంబర్ 9, 2026న ఉదయం 10:41 గంటలకు నమోదైంది.

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అవసరాలకు, రైతులు సాగు చేస్తున్న వరి మరియు ఇతర పంటలకు అవసరమైన విద్యుత్‌ను ప్రభుత్వం నిరంతరాయంగా అందిస్తోంది. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కార్యాచరణతో విద్యుత్ సరఫరా కొనసాగుతోంది.

తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగంలో చేపడుతున్న ముందస్తు ప్రణాళికలు, సబ్‌స్టేషన్ల సామర్థ్య పెంపు, నెట్‌వర్క్ బలోపేతం, ప్రసార మరియు పంపిణీ వ్యవస్థల ఆధునీకరణ చర్యల ఫలితంగా పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ఎలాంటి అంతరాయం లేకుండా తీర్చగలుగుతున్నామని టీజీఎస్పీడీసీఎల్ అధికారులు తెలిపారు.

భవిష్యత్‌లో డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, పారిశ్రామిక కారిడార్లు, మెట్రో రైలు విస్తరణ, వ్యవసాయ రంగం పట్టణీకరణ కారణంగా విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం, ట్రాన్స్‌కో మరియు డిస్కంలు సమగ్ర ప్రణాళికలతో విద్యుత్ మౌలిక వసతుల విస్తరణ, నెట్‌వర్క్ సామర్థ్య పెంపు కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మాట్లాడుతూ, పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ముందస్తు ప్రణాళికలు, నెట్‌వర్క్ బలోపేతం మరియు సమర్థవంతమైన నిర్వహణ ద్వారా విజయవంతంగా తీర్చగలుగుతున్నాం. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ మరియు విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించడమే మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాం అని తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు

- సీఎండీ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం
- టీజీఎస్పీడీసీఎల్ "ప్రజా బాట" కార్యక్రమం విస్తృతంగా నిర్వహణ

హైదరాబాద్ సెప్టెంబర్ 29జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఉ విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు, టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశానుసారం సంస్థ పరిధిలోని 21 సర్కిళ్లలో "ప్రజా బాట" కార్యక్రమం విస్తృతంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, లైన్ సిబ్బంది పాల్గొని ప్రజల మధ్యకు వెళ్లి విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు.

ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మల కత్తిరింపు (ట్రీ ప్రూనింగ్), డీటీఆర్ యార్డుల పరిశుభ్రత, సబ్‌స్టేషన్ల పరిసరాల శుభ్రపరిచే పనులు, కలుపు మొక్కలు క్రీపర్స్ తొలగింపు, ప్రమాదకర పరిస్థితుల గుర్తింపు మరియు నివారణ వంటి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో రైతుల పొలాలను సందర్శించి వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను అధికారులు నేరుగా తెలుసుకున్నారు. వ్యవసాయ ఫీడర్లు,



డీటీఆర్‌లు, విద్యుత్ లైన్ల పరిస్థితిని పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను చేపట్టారు.

అలాగే డీటీఆర్‌ల వద్ద పేరుకుపోయిన చెత్త, పొదలు, అనవసర మొక్కలను తొలగించి "క్లీన్ అండ్ గ్రీన్ డీటీఆర్" లక్ష్యంతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. సబ్‌స్టేషన్లలో నిర్వహణ పనులు, యార్డ్ క్లీనింగ్, పరికరాల తనిఖీలు, భద్రతా ప్రమాణాల అమలును అధికారులు సమీక్షించారు.

విద్యుత్ అంతరాయాలకు కారణమవుతున్న దెబ్బతిన్న హెచ్‌ఆర్‌సీ ఫ్యూజ్ బేస్‌లు, బుష్‌రాడ్లు, లూజ్ జంపర్లు, లోడ్ అసమతుల్యత, ఎల్‌టీ కేబుల్ లోపాలు, దెబ్బతిన్న నిర్మాణాలు, చెట్ల కొమ్మల తాకిడితో ఏర్పడే సమస్యలు గుర్తించి వెంటనే సరిదిద్దారు. అనేక ప్రాంతాల్లో డీటీఆర్ నిర్వహణ, లోడ్ బ్యాలెన్సింగ్, కేబుల్ ఫాల్ట్‌ల సవరణ, విద్యుత్ లైన్ల తనిఖీలు చేపట్టారు.

ప్రజాబాట సందర్భంగా అధికారులు వినియోగదారులతో నేరుగా సమావేశమై వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. అధిక ఫిర్యాదులు నమోదవుతున్న డీటీఆర్‌లు, ఫీడర్లు, లో-వోల్టేజ్ సమస్యలు, తరచూ అంతరాయాలు ఏర్పడుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. స్థానిక ప్రజలతో మమేకమై విద్యుత్ సేవల నాణ్యతపై అభిప్రాయాలను సేకరించారు.

గద్వాల, మహబూబ్‌నగర్, రాజేంద్రనగర్, మేడ్చల్, సూర్యాపేట, నల్గొండ, సిద్ధిపేట, మెదక్, కరీంనగర్, హబ్సిగూడ, మౌలాలి, చార్మినార్, నారాయణగూడ, తూప్రాన్, బాలాపూర్, నారపల్లి తదితర ప్రాంతాల్లో డీటీఆర్ నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు, కేబుల్ ఫాల్ట్‌ల సవరణ, సబ్‌స్టేషన్ నిర్వహణ, యార్డ్ క్లీనింగ్, విద్యుత్ నెట్‌వర్క్ బలోపేత పనులు చేపట్టారు.

ఈ సందర్భంగా సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, "ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం అందించడం ప్రజాబాట కార్యక్రమం ప్రధాన లక్ష్యం. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించడం, డీటీఆర్లు సబ్‌స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచడం, చెట్ల కొమ్మల వల్ల ఏర్పడే అంతరాయాలను నివారించడం, రైతులు మరియు వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేయడం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీజీఎస్పీడీసీఎల్ కట్టుబడి ఉంది" అని తెలిపారు.

టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో ప్రజాబాట కార్యక్రమం ద్వారా విద్యుత్ వ్యవస్థలోని లోపాలను ముందుగానే గుర్తించి పరిష్కరించడం, వినియోగదారుల ఫిర్యాదులను తగ్గించడం, నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు.

తార్నాక ఆస్పత్రిలో ఘనంగా 'వరల్డ్ హార్ట్ డే' -- గుండె ఆరోగ్యానికి అవగాహన సదస్సు

హైదరాబాద్ సెప్టెంబర్ 29 జన తెలంగాణ

ప్రపంచ గుండె ('వరల్డ్ హార్ట్ డే' దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ తార్నాక ఆర్టీసీ ఆస్పత్రిలో ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సమకాలీన సమాజంలో మారుతున్న జీవనశైలి, విపరీతమైన ఒత్తిడి వల్ల పెరుగుతున్న గుండె సంబంధిత సమస్యలపై ప్రజలకు మరియు రోగులకు సమగ్ర అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ అండ్ సీఎమ్ఓ డాక్టర్ శైలజా మూర్తి మాట్లాడుతూ, సమాజంలో గుండె ఆరోగ్య ప్రాముఖ్యతను వివరించడం మరియు ప్రతి ఒక్కరినీ ఆరోగ్యవంతమైన జీవనవిధానం వైపు మళ్లించడమే ఈ అవగాహన కార్యక్రమ ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఏటా ప్రపంచ గుండె



దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆస్పత్రి తరఫున ప్రజల్లో చైతన్యం నింపేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. మారుతున్న జీవనశైలిలో గుండె సంరక్షణ అనేది కేవలం చికిత్సకే పరిమితం కాకూడదని, నివారణే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగాలని డాక్టర్ శైలజా మూర్తి పిలుపునిచ్చారు. తమ ఆస్పత్రిలో అన్ని వర్గాల వారికి నాణ్యమైన మరియు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఆమె స్పష్టం చేశారు. గుండె జబ్బులను ముందస్తుగా నివారించే మార్గాలు మరియు వ్యాధి బారిన పడితే అందుబాటులో ఉన్న అధునాతన చికిత్సలపై ఆమె వివరించారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు నడక లేదా యోగా చేయడం, నూనె మరియు ఉప్పు పదార్థాలను తగ్గించి సమతులాహారం తీసుకోవడం, పొగతాగడం వంటి అలవాట్లకు దూరంగా ఉండటం ద్వారా గుండెను సురక్షితంగా ఉంచుకోవచ్చని... 30 ఏళ్ల దాటిన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. మెడికల్ ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ అడ్మిన్ డాక్టర్ శ్రీనివాస్, కార్డియాలజిస్టులు డాక్టర్ రేణుక, డాక్టర్ రామ్మోహన్, పలువురు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్‌కు వణుకు మొదలైంది..

- సిరిసిల్ల సీఎం సభ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం కాబోతుంది..
- వచ్చే ఎన్నికల్లో కేటీఆర్‌కు ఓటమి తప్పదు..
- బీఆర్ఎస్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది..
- ఇక నూకలు చెల్లినట్లే..
- భూ దోపిడీ, ఇసుక అక్రమ వ్యవహారాలను ప్రజలు మర్చిపోరు.
- కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలి..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్‌రావు

కరీంనగర్, సెప్టెంబర్ 29: జన తెలంగాణ



సిరిసిల్లలో ఈ నెల 30న జరగనున్న ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభ కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం కాబోతుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. సభకు లక్షలాది మంది ప్రజలు స్వచ్ఛందంగా తరలిరానున్నారని తెలిపారు. సిరిసిల్ల సభ నేపథ్యంలో కేటీఆర్‌కు వణుకు మొదలైందని, వచ్చే ఎన్నికల్లో ఆయనకు ఓటమి తప్పదని వ్యాఖ్యానించారు.

మంగళవారం రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో భూ దోపిడీ, ఇసుక అక్రమ వ్యవహారాలు, అనేక ఆగడాలు చోటుచేసుకున్నాయని రాజేందర్‌రావు ఆరోపించారు. గత పాలనలో జరిగిన పరిణామాలను ప్రజలంతా గమనిస్తు న్నారని అన్నారు. సిరిసిల్ల సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభతో బీఆర్ఎస్ పార్టీకి ఇక కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, ఆ పార్టీకి నూకలు చెల్లినట్లేనని వ్యాఖ్యానించారు.

కరీంనగర్ నుంచి భారీగా తరలిరావాలి

సిరిసిల్ల సభను విజయవంతం చేసేందుకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాజేందర్‌రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ శ్రేణులు సమష్టిగా కదిలి సభను విజయవంతం చేయాలని కోరారు. గత పాలనలో జరిగిన భూ, ఇసుక వ్యవహారాలు ఆగడాలను ప్రజలు మర్చిపోలేదని రాజేందర్‌రావు అన్నారు. సిరిసిల్ల సభకు ప్రజల నుంచి వస్తున్న స్పందన మార్పుకు సంకేతమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే సభకు కరీంనగర్ నుంచి భారీగా తరలివెళ్లి కాంగ్రెస్ బలాన్ని చాటాలని ఆయన కోరారు.

ప్రపంచ హార్ట్ డే సందర్భంగా రహమత్ నగర్‌లో ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే..



జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 29 జన తెలంగాణ

ప్రపంచ హార్ట్ డే సందర్భంగా మలక్‌పేట యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో, ప్రవీణ మల్లారెడ్డి గారి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్ నగర్ హనుమాన్ టెంపుల్ సమీపంలో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు.

ఈ ఉచిత వైద్య శిబిరాన్ని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన వైద్య సేవలను పరిశీలించి, ప్రజలకు అందిస్తున్న వైద్య పరీక్షలు మరియు ఆరోగ్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ అన్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, ముందస్తు వైద్య పరీక్షల ప్రాధాన్యతను తెలియజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భవాని శంకర్ డాక్టర్ దుర్గా శ్రీ సన డాక్టర్ సాయి కిరణ్ డాక్టర్ నిలోఫర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

రక్తంతో సీఎంకు లేఖ రాసిన బీజేపీ నేత , కార్పొరేటర్ సోమిడి వేణుప్రసాద్..

ఎస్సీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్!



కరీంనగర్ సెప్టెంబర్ 29 జన తెలంగాణ

దళితుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా, బీజేపీ దళిత మోర్చా మాజీ జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ సోమిడి వేణుప్రసాద్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితులకు అందాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున తన స్వంత రక్తంతో సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసి పంపారు. ఈ సందర్భంగా సోమిడి వేణు మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రావాల్సిన సబ్సిడీ రుణాలు, అభివృద్ధి నిధులు ఆగిపోవడం వల్ల దళిత యువకులు, పేదలు తీవ్రంగా నష్టపోతున్నారని వేణుప్రసాద్ ఆందోళన వ్యక్తం చేశారు..ఎన్నికల సమయంలో దళితులకు ఇచ్చిన అనేక హామీలను అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని, దళితుల హక్కులను కాలరాసేలా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తోందని విమర్శించారు.

దళితుల అభ్యున్నతి కోసం కేటాయించాల్సిన నిధుల పట్ల ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యాన్ని సోమిడి వేణుప్రసాద్. తీవ్రంగాతప్పు పట్టారు. వెంటనే నిధులను విడుదల చేయాలని . లేనిచో దళితులను ఐక్యం చేసి ఆందోళనలను మరింత ఉద్ధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ మోర్చా అధ్యక్షులు బత్తుల లక్ష్మి నారాయణ, నాయకులు ఎడ్ల సురేష్, మెంగని రాజయ్య, గాలి సురేష్, కంపల్లి సుమన్, కుడిది నాగేందర్, సునీల్, నవీన్,పవన్ కళ్యాణ్ బండిపల్లి సంజీవ్, సతీష్, రాజు శేషిధర్, సాయిరాం, భానుచందర్, సంగం వేణు పెదపల్లి సాయి పాల్గొన్నారు

2.1 కేజీల గంజాయి పట్టివేత..



హైదరాబాద్ సెప్టెంబర్ 29 జన తెలంగాణ

కుత్బుల్లాపూర్ ఏరియా ధనలక్ష్మి సెంటర్ కుకట్పల్లి ప్రాంతంలో గుంటూరుకు చెందిన దీవి క్రాంతి అనే వ్యక్తి వద్ద స్ట టీం 105 గ్రాముల గంజాయిని పట్టుకున్నారు.

ఈ గంజాయి ఎక్కడిది అని అతన్ని ప్రశ్నించినప్పుడు బోయిన్పల్లి ప్రాంతంలోని ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి ఇచ్చాడు అంట చెప్పడంతో అతని ఇంటి వద్ద దాడి చేయడంతో అతను ఇంట్లో మరో 2 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

మొత్తంగా ఈ కేసుల్లో దివి క్రాంతి,బోయిన్పల్లి ఏరియాకి చెందిన ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తులను పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి గంజాయితో పాటు బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు కుత్బుల్లాపూర్ ఈఎస్ =. ప్రవీణ్ తెలిపారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 30,2026

అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో ఘనంగా ప్రపంచ గుండె దినోత్సవ వేడుకలు

●చక్కటి ఆరోగ్యం ద్వారా రోజువారీ కార్యకలాపాలను చాలా చక్కగా చేపట్టవచ్చు ఉ పూర్తి చేయవచ్చు

కరీంనగర్ సెప్టెంబర్ 29 జన తెలంగాణ

పటిష్టమైన ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరిలి ఆహారపు అలవాట్లలో సైతం మార్పు తీసుకురావాలి ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రణాళికలను రూపొందించాలని మరియు వాటి అమలుకై ప్రత్యేక శ్రద్ధ వహించాలని "అల్ఫోర్స్" విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు రెనీ హాస్పిటల్ వారి సంయుక్త సహకారంతో ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసినటువంటి సిపిఆర్ ప్రదర్శన ఉ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేడుకను ప్రపంచ ఆరోగ్య సంస్థ వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ వారు సంయుక్తంగా నిర్వహిస్తాయని చెప్పారు. గుండె జబ్బుల వల్ల కలిగే ప్రమాదాలు గురించి ప్రజలకు తెలియజేయడం



మరియు నివారణ చర్యలను వివరించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వారు చెప్పారు.

రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం లేదా నడవడం ద్వారా గుండెను జాగ్రత్తగా ఉంచుకోవచ్చని తెలిపారు. యోగా ధ్యానం చేయడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకోవచ్చని మరియు గుండెను కాపాడుకోవచ్చని చెప్పారు

డాక్టర్ బంగారి స్వామి , చైర్మన్, రెనీ హాస్పిటల్స్ మాట్లాడుతూ ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా ఈ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని గుండె జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ రోజున వివిధ కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహిస్తారని వారు చెప్పారు.

. అల్ఫోర్స్ విద్యా సంస్థల వారితో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా గొప్ప విషయమని మరియు అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేతకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

సిపిఆర్ విధానాన్ని డాక్టర్ బి.దీక్షిత్ చాలా చక్కగా వర్ణించాడు. వార్షిక ప్రణాళికలో భాగంగా దీనిని పొందుపరచాలని వారు అభిప్రాయపడ్డారు మరియు ప్రభుత్వానికి సూచించారు. ఈ విధానం ద్వారా ఎంతో మంది జీవితాలను కాపాడవచ్చని వారు చెప్పారు

ఈ కార్యక్రమంలో డాక్టర్ బంగారు స్వామి, చైర్మన్, రెనీ హాస్పిటల్స్, డాక్టర్ ఆకుల శైలజ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షురాలు, డాక్టర్ ఎన్.మహేష్ బాబు, కార్యదర్శి, ఐఎంఏ కరీంనగర్, డాక్టర్ వి.నీలిమ, కోశాధికారి, ఐఎంఏ, డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ బి.దీక్షిత్, డాక్టర్ సారంగ్, ఆచార్య వడ్లూరి శ్రీనివాస్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ూ== డిగ్రీ అండ్ పీజీ కళాశాల, కరీంనగర్, ఎం అరవింద్ బాబు, ప్రతినిధి - రెనీ హాస్పిటల్స్, పవన్ ప్రసాద్, జనరల్ డైరెక్టర్ - రెనీ హాస్పిటల్స్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

285 గ్రాముల గంజాయి ప్యాకెట్ల స్వాధీనం..



హైదరాబాద్ సెప్టెంబర్ 29 జన తెలంగాణ

మల్కాజ్గిరి ఎన్ఫోర్స్మెంట్ టీం లోని ట్రైన్ ఏ ఈ ఎస్ ముస్తఫా సిద్దిక్ తో సిబ్బంది కలిసి సాయి టీచర్స్ కాలనీ నారపల్లి ఫుట్పాత్ లో షంషేర్ అలీ ఖాన్, మహమ్మద్ ఇర్ఫాన్ ల వద్ద 95 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.మహారాష్ట్రలోని పర్భని నుంచి ఈ గంజాయి పాకెట్లను దిగుమతి చేసుకున్నారు. ఈ గంజాయి ప్యాకెట్లను తూకం వేయగా 285 గ్రాములుగా ఉన్నట్లు ఏ ఈ ఎస్ తెలిపారు. మూడు గ్రాముల చొప్పున తయారుచేసిన ఈ గంజాయి పాకెట్లను రూ. 300 చొప్పున అమ్మకాలు జరుపుతున్నట్లు ఎక్సైజ్ పోలీసుల విచారణలో వెల్లడయింది. నిందితులను గంజాయి పాకెట్లను ఫుట్పాత్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు.

జెన్కో కేంద్రాలకు రోజుకు 75,500 టన్నుల బొగ్గు సరఫరాకు కార్యాచరణ

●ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో సింగరేణి, జెన్కో సీఎండీల ప్రత్యేక సమీక్ష

●ప్లాంట్ల వారీ అవసరాలు, రైల్వే రేకులు, రవాణా సమస్యలపై చర్చ

హైదరాబాద్ సెప్టెంబరు 29, జన తెలంగాణ

రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు నిరంతరాయంగా బొగ్గు సరఫరా చేసేందుకు సింగరేణి, తెలంగాణ జెన్కో సంస్థలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాయి. రోజుకు 75,500 టన్నుల బొగ్గు సరఫరా లక్ష్యంపై మంగళవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ప్రత్యేక సమన్వయ సమావేశంలో చర్చించాయి.

సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, తెలంగాణ జెన్కో సీఎండీ డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్లు, జెన్కో విద్యుత్ కేంద్రాల చీఫ్ ఇంజినీర్లు, ఇరు సంస్థల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విద్యుత్ కేంద్రాల వారీగా బొగ్గు అవసరాలు, ప్రస్తుతం జరుగుతున్న సరఫరా, బొగ్గు నాణ్యత, రైల్వే రేకుల అందుబాటు, లోడింగ్-- అన్లోడింగ్, రవాణాలో ఎదురవుతున్న ఇబ్బందులను సమీక్షించారు.

రైలు మార్గంలో 56 వేల టన్నులు



రోజుకు 14 రైల్వే రేకుల ద్వారా 56 వేల టన్నులు, రోడ్డు మార్గంలో 19,500 టన్నులు సరఫరా చేసే ప్రణాళికపై సమావేశంలో చర్చించారు. కొత్తగూడెం విద్యుత్ కేంద్రానికి రోజుకు 24 వేల టన్నులు, కాకతీయకు 4,500 టన్నులు, భద్రాద్రికి 15 వేల టన్నులు, యాదాద్రికి 34 వేల టన్నుల బొగ్గు అవసరాలపై కేంద్రాల వారీగా సమీక్షించారు. యాదాద్రికి సరఫరా కోసం ఒడిశాలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి రెండు రేకుల ద్వారా రోజుకు 8 వేల టన్నులు, స్థానిక సింగరేణి గనుల నుంచి ఆరు రేకుల ద్వారా 36 వేల టన్నులు రవాణా చేసే అంశంపై కార్యాచరణ రూపొందించారు. నైనీ నుంచి సరఫరా పెంపునకు చర్యలు తీసుకుంటున్నట్లు సింగరేణి అధికారులు తెలిపారు.

గత ఏడాదితో పోలిస్తే 31 శాతం పెరుగుదల

ఈ నెలలో 28వ తేదీ నాటికి జెన్కో విద్యుత్ కేంద్రాలకు రోడ్డు, రైలు మార్గాల్లో కలిపి 15.02 లక్షల టన్నుల బొగ్గు సరఫరా చేసినట్లు సింగరేణి మార్కెటింగ్ శాఖ అధికారులు వెల్లడించారు. గత ఏడాది సెప్టెంబరులో ఇదే కాలంలో 11.44 లక్షల టన్నులు మాత్రమే సరఫరా కాగా, ఈసారి 3.58 లక్షల టన్నులు, అంటే సరఫరా సుమారు 31 శాతం పెరిగిందని వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో విద్యుత్ డిమాండ్ పెరిగిందని, ఉత్పత్తికి అనుగుణంగా మరింత బొగ్గు అవసరమని జెన్కో అధికారులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

బొగ్గు సరఫరా, రవాణా, స్వీకరణలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత ఏరియా జీఎంలు, విద్యుత్ కేంద్రాల సీఈలు పరస్పర సమన్వయంతో ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని సమావేశంలో సూచించారు. ఇందుకోసం ఫోన్, వాట్సప్ గ్రూపుల ద్వారా రోజువారీ సమాచార మార్పిడి కొనసాగించాలని, రేకుల సమీకరణతో పాటు లోడింగ్, అన్లోడింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం కలగకుండా నాణ్యమైన బొగ్గు సరఫరా జరిగేలా ఇరు సంస్థలు కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. ఈ తరహాలో ప్లాంట్ల సీఈలు, బొగ్గు సరఫరా చేసే ఏరియాల జీఎంలతో సంయుక్త సమన్వయ సమీక్ష నిర్వహించడం ఇదే తొలిసారని అధికారులు తెలిపారు.

సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), జీఎం (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జెన్కో విద్యుత్ కేంద్రాల చీఫ్ ఇంజినీర్లు, సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్లు పాల్గొన్నారు.

డా.ఆవాల హరిబాబుకు టీ=ూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు



హైదరాబాద్ సెప్టెంబర్ 29 జన తెలంగాణ

ఉస్మానియా విశ్వవిద్యాలయం బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి ఆవాల హరిబాబుకు ఉత్తర తెలంగాణ పాటలు -- సామాజిక చైతన్యం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఓయూ డాక్టరేట్ ప్రకటించింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు గారు ఆవాల హరిబాబును హృదయపూర్వకంగా అభినందించారు.తెలంగాణ కోసం అనేక కేసులు, విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ, "ఉత్తరతెలంగాణ పాటలు--సామాజిక చైతన్యం" పై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించడం పట్ల కేటీఆర్ అభినందించారు.విద్యార్థి ఉద్యమం నుంచి పరిశోధనా రంగం వరకు తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ డాక్టరేట్ సాధించడం తో పాటు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి విద్యార్థి సమాజానికి, తెలంగాణ సమాజానికి మరింత సేవ చేయాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

వారితో పాటు టీ=ూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్ పాల్గొనారు.

న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి



బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

హైదరాబాద్ సెప్టెంబర్ 29 జన తెలంగాణ

కేటీఆర్ సహా నలుగురి పాస్ పోర్టులు జప్తునకు కోర్టు ఆదేశం అని రాశారు... న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి అన్నారు ఏసీబీ వాళ్లు మెమో మాత్రమే దాఖలు చేశారు... కేటీఆర్ కు, న్యాయవాదికి ఎలాంటి ఆదేశాలు రాలేదుకేటీఆర్ విదేశాలకు వెళ్లి స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఇవ్వడం రేవంత్ రెడ్డికి నచ్చలేదుతన పాస్ పోర్ట్ సీజ్ చేశారు కాబట్టి... ఇప్పుడు కేటీఆర్ పాస్ పోర్ట్ కూడా సీజ్ చేయాలని అనుకుంటున్నారుకేటీఆర్ పై పెట్టింది అక్రమ కేసు..రేవంత్ రెడ్డి 52 రోజులు జైల్లో ఉన్నారు ..ఆయన పై ఉన్నది తీవ్రమైన కేసు ..సీఎం గా ఉన్నా రేవంత్ రెడ్డి పాస్ పోర్టు న్యాయస్థానాల్లోనే ఉంది అసలు కేటీఆర్ పాస్ పోర్ట్ ఎందుకు సీజ్ చేయాలి?ఏసీబీ అధికారులు కొంచెం ఆలోచించి విధులు నిర్వర్తించాలి... కేటీఆర్ ఇప్పుడు విదేశాలకు వెళ్లి ఎవరినైనా ప్రభావితం చేస్తారా?కేటీఆర్ తో పాటు అందరి పాస్ పోర్టులు వారి వద్దే ఉన్నాయి2023 ఆగస్టు చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ ఎన్నో హామీలు ప్రకటించిందికానీ... ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్న కాంట్రాక్టులు కూడా ఇవ్వడం లేదుఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాఖలో కూడా ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగింది ఎస్సీ, ఎస్టీలకు పనులు ఇవ్వకుండా 5, 6 సబ్ స్టేషన్లను కలిపి టెండర్ పిలిచారు.వికారాబాద్ ఎస్సీ నియోజకవర్గం ..అక్కడ తొమ్మిది షబ్ స్టేషన్లకు కలిపి ఓకే ప్యాకెజీ గా టెండర్ ఇచ్చారు ఎలాంటి అంచనాలు లేకుండా కోమటిరెడ్డి పృథ్వీ రెడ్డి పనులు చేస్తున్నారు ..వేముల వీరేశం ,మందుల సామ్యుల్స్ చావు డప్పు తీసుకుని వికారాబాద్ ఎందుకు వెళ్లడం లేదు వెళ్ళాలి కదా ..కేసీఆర్ హయం లో ఇరిగేషన్ శాఖలో బీసీ దళిత గిరిజన కాంట్రాక్టర్లకు రిజర్వేషన్లు కల్పించేందుకు జీవో 29 తెచ్చారు ...అదే అన్నిటికి మదర్ జీవో అయ్యింది ..ఇపుడు ఆ జీవో ను భట్టి తన శాఖ లో కూడా ఎందుకు అమలు చేయడం లేదు ...గురుకులాల్లో 2 వేల కోట్ల టెండర్లను మఫత్ లాల్ ,నిరంజన్ జైన్ ,రమేష్ జైన్ లకు ఇచ్చారు ..ఇపుడు భట్టి విద్యుత్ శాఖ లో 1500 కోట్ల కుంభకోణానికి తెరలేపారు ...భట్టి ఇక తీసుకో చుట్టీ అని అందరూ అంటున్నారు సీఎంఓలో ఒక్క ఎస్సీ, ఎస్టీ అధికారి కూడా లేరు..తన దగ్గరకు దళితులు రాకుండా సీఎం రేవంత్ పసుపు నీళ్లు చల్లారా ?విశ్రాంత ఉద్యోగులు, కాంట్రాక్టర్లు సచివాలయంలో భట్టి ఛాంబర్ ఎదుట ధర్నా చేసే పరిస్థితి వచ్చిందికాంగ్రెస్ లో ఉన్న ఎస్సీ నేతలు ముఖ్యమంత్రిని నిలదీయాలిఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వాలి... ప్యాకేజీ విధానాన్ని రద్దు చేయాలిఎక్కడ ఏ పని అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలిలేకపోతే ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు వచ్చే సారి జనరల్ నియోజకవర్గాల్లో పోటీ చేయాలిఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లు కూడా కమిషన్లు ఇవ్వాలని విద్యుత్ శాఖలోని అధికారులు చెప్తున్నారు సబ్ స్టేషన్లకు పిలిచిన టెండర్లు రద్దు చేసే వరకు పోరాడతాం(ఈ ప్రెస్ మీట్లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీవ్ సాగర్ ,బీ ఆర్ ఎస్ నేతలు కల్వకుర్తి శ్రీనివాస్ యాదవ్ ,కురువ పల్లయ్య వీరబాబు ,రాజు పాల్గొన్నారు).బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రెస్ మీట్ ముఖ్యాంశాలు ఏ తెలంగాణ భవన్ ..కేటీఆర్ సహా నలుగురి పాస్ పోర్టులు జప్తునకు కోర్టు ఆదేశం అని రాశారనీ న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయిఏసీబీ వాళ్లు మెమో మాత్రమే దాఖలు చేశారు... కేటీఆర్ కు, న్యాయవాదికి ఎలాంటి ఆదేశాలు రాలేదనీ పేర్కొన్నారు కేటీఆర్ విదేశాలకు వెళ్లి స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఇవ్వడం రేవంత్ రెడ్డికి నచ్చలేదుతన పాస్ పోర్ట్ సీజ్ చేశారు కాబట్టి... ఇప్పుడు కేటీఆర్ పాస్ పోర్ట్ కూడా సీజ్ చేయాలని అనుకుంటున్నారనీ అన్నారు కేటీఆర్ పై పెట్టింది అక్రమ కేసు..రేవంత్ రెడ్డి 52 రోజులు జైల్లో ఉన్నారు ..ఆయన పై ఉన్నది తీవ్రమైన కేసు ..సీఎం గా ఉన్నా రేవంత్ రెడ్డి పాస్ పోర్టు న్యాయస్థానాల్లోనే ఉందన్నారు అసలు కేటీఆర్ పాస్ పోర్ట్ ఎందుకు సీజ్ చేయాలి?ఏసీబీ అధికారులు కొంచెం ఆలోచించి విధులు నిర్వర్తించాలి... కేటీఆర్ ఇప్పుడు విదేశాలకు వెళ్లి ఎవరినైనా ప్రభావితం చేస్తారా?కేటీఆర్ తో పాటు అందరి పాస్ పోర్టులు వారి వద్దే ఉన్నాయనీ 2023 ఆగస్టు చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ ఎన్నో హామీలు ప్రకటించిందికానీ... ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్న కాంట్రాక్టులు కూడా ఇవ్వడం లేదుఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాఖలో కూడా ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందనీ గుర్తు చేశారు ఎస్సీ, ఎస్టీలకు పనులు ఇవ్వకుండా 5, 6 సబ్ స్టేషన్లను కలిపి టెండర్ పిలిచారు.వికారాబాద్ ఎస్సీ నియోజకవర్గం ..అక్కడ తొమ్మిది షబ్ స్టేషన్లకు కలిపి ఓకే ప్యాకెజీ గా టెండర్ ఇచ్చారు ఎలాంటి అంచనాలు లేకుండా కోమటిరెడ్డి పృథ్వీ రెడ్డి పనులు చేస్తున్నారనీ ధ్వజమెత్తారు ..వేముల వీరేశం ,మందుల సామ్యుల్స్ చావు డప్పు తీసుకుని వికారాబాద్ ఎందుకు వెళ్లడం లేదు వెళ్ళాలి కదా ..కేసీఆర్ హయం లో ఇరిగేషన్ శాఖలో బీసీ దళిత గిరిజన కాంట్రాక్టర్లకు రిజర్వేషన్లు కల్పించేందుకు జీవో 29 తెచ్చారు ...అదే అన్నిటికి మదర్ జీవో అయ్యింది ..ఇపుడు ఆ జీవో ను భట్టి తన శాఖ లో కూడా ఎందుకు అమలు చేయడం లేదనీ మండిపడ్డారు ...గురుకులాల్లో 2 వేల కోట్ల టెండర్లను మఫత్ లాల్ ,నిరంజన్ జైన్ ,రమేష్ జైన్ లకు ఇచ్చారనీ ..ఇపుడు భట్టి విద్యుత్ శాఖ లో 1500 కోట్ల కుంభకోణానికి తెరలేపారు ...భట్టి ఇక తీసుకో చుట్టీ అని అందరూ అంటున్నారనీ సీఎంఓలో ఒక్క ఎస్సీ, ఎస్టీ అధికారి కూడా లేరనీ ..తన దగ్గరకు దళితులు రాకుండా సీఎం రేవంత్ పసుపు నీళ్లు చల్లారా ?విశ్రాంత ఉద్యోగులు, కాంట్రాక్టర్లు సచివాలయంలో భట్టి ఛాంబర్ ఎదుట ధర్నా చేసే పరిస్థితి వచ్చిందనీ కాంగ్రెస్ లో ఉన్న ఎస్సీ నేతలు ముఖ్యమంత్రిని నిలదీయాలిఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వాలి... ప్యాకేజీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఎక్కడ ఏ పని అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలిలేకపోతే ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు వచ్చే సారి జనరల్ నియోజకవర్గాల్లో పోటీ చేయాలన్నారు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లు కూడా కమిషన్లు ఇవ్వాలని విద్యుత్ శాఖలోని అధికారులు చెప్తున్నారు సబ్ స్టేషన్లకు పిలిచిన టెండర్లు రద్దు చేసే వరకు పోరాడతాం(ఈ ప్రెస్ మీట్లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీవ్ సాగర్ ,బీ ఆర్ ఎస్ నేతలు కల్వకుర్తి శ్రీనివాస్ యాదవ్ ,కురువ పల్లయ్య వీరబాబు ,రాజు పాల్గొన్నారు)

37 టీజీబీసీఎల్ ఉద్యోగులకు పదోన్నతులు..

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ పీజీబీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సి.హరికిరణ్ వెల్లడి..

హైదరాబాద్ సెప్టెంబర్ 29 జన తెలంగాణ



తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్)లో పని చేస్తున్న అసిస్టెంట్ స్టోర్ ఆఫీసర్స్కు, అసిస్టెంట్ ఆకౌంట్ ఆఫిసర్లకు, డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్ల పదోన్నతులను డీపీసీ అమోదించిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్, టీజీబీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ సి.హరికిరణ్ వెల్లడించారు.ఈ ఉద్యోగులంతా 2021లో ఉద్యోగాల్లో చేరారు.టీజీబీసీఎల్ ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వడానికి కమిషనర్ చాంబర్లో మంగళవారం డీపీసీ (డిపార్ట్మెంటల్ ప్రమోషన్ కమిటీ) సమావేశమయ్యారు. డీపీసీ కమిటీలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్,టీజీబీసీఎల్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సి.హరికిరణ్, అడిషనల్ కమిషనర్ సయ్యద్ యాషిన్ ఖురేషి, టీజీబీసీఎల్ డిప్యూటి కమిషనర్ పి.దశరథ్, టీజీబీసీఎల్ పీ అండ్ ఏ జనరల్ మేనేజర్ జి.శ్రీనివాసరావులు ఉన్నారు.అసిస్టెంట్ స్టోర్ ఆఫీసర్స్ గ్రేడ్ 2 నుండి గ్రేడ్ 1 ఆఫీసర్స్గా 34 ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చారు. అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ గ్రేడ్ 2 నుంచి గ్రేడ్ 1 ఇద్దరికి పదోన్నతులు, డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్ గ్రేడ్ 2 నుంచి గ్రేడ్ 1పదోన్నతి ఒకరికి కల్పించారు. మొత్తంగా 37 టీజీబీసీఎల్ ఉద్యోగులకు పదోన్నతులు ఇచ్చారు. తెలంగాణ ఏర్పడిన అనంతరం టీజీబీసీఎల్లో ఈ క్యాటగిరి ఉద్యోగులకు మొదటిసారిగా ఉద్యోగులకు కమిషనర్ సి.హరికిరణ్ పదోన్నతులు కల్పించారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

మీ గుండెకు... మీరే బాధ్యులు!



ఎక్కడికెళ్లినా 'ఎవరి వాహనాలకు వారే బాధ్యులు' బోర్డు కనిపిస్తూ ఉంటుంది. రోజూ పాతికముప్పై కిలోమీటర్లు తిరిగే వాహనానికే మనం బాధ్యులమైనప్పుడు, జీవితకాలమంతా మనల్ని నడిపించే గుండెకు మాత్రం బాధ్యులం కాకుండా పోతామా? ఆ పిడికెడంత భాగం మొరాయించినప్పుడు కూడా, 'హార్ట్ ఫెయిల్యూర్' అని ముద్రవేస్తుంటాం. నిజానికి, అది అచ్చంగా మనిషి ఫెయిల్యూరే! ఈ ఏడాది 'వరల్డ్ హార్ట్ డే' (సెప్టెంబరు 29) హెచ్చరికా అలాంటిదే... 'డోంట్ మిస్ ఎ బీట్'!

గుండె చెట్టు లాంటిది. మనం రక్షించుకుంటే...మనల్ని కాపాడుకుంటుంది. ఓ దశ వరకూ మనం బొత్తిగా పట్టించుకోకపోయినా, తన కర్తవ్యాన్ని తాను నిర్వర్తిస్తుంది. చాలా సందర్భాల్లో – మనిషి వ్యసనాలకూ వైఫల్యాలకూ, ఒత్తిళ్లకూ కుంగుబాట్లకూ తాను ఫలితం అనుభవిస్తుంది. అమ్మ పొట్టలో, ఐదారు వారాల వయసులో మొదలైన హృదయ స్పందనల్ని ఆయువు తీరేవరకూ కొనసాగిస్తుంది. గుండెకు అలసట ఉండదు, విశ్రాంతీ తెలియదు. ఆ లబ్‌డబ్‌ల వెనుక అపారమైన శ్రమ ఉంటుంది. అతిసున్నితమైన పనితనం కనిపిస్తుంది. పరిమాణం చిన్నదే కావచ్చు. కానీ, ఆ సేవలు అంతెత్తు మనిషి ఆయుర్దాయాన్ని నిర్ణయిస్తాయి. గుండె అనేది ప్రత్యామ్నాయమే లేని పంపింగ్ వ్యవస్థ. దాని బాధ్యతలు అనేకం, సేవలు అపారం...

అగరం... అక్షర సూర్యోదయం!

ఊపిరితిత్తుల నుంచి ఆక్సిజన్ సమృద్ధిగా ఉన్న రక్తాన్ని స్వీకరించి వివిధ భాగాలకు చేరవేస్తుంది.

అన్ని వైపుల నుంచీ సేకరించిన కార్బన్-డై-ఆక్సైడ్ ఎక్కువగా ఉన్న రక్తాన్ని ఊపిరితిత్తులకు పంపుతుంది.

రక్తంతోపాటే కణజాలాలకు పోషకాలనూ, హార్మోన్లనూ పంచుతుంది.

అనేక వ్యవస్థలకు ముఖ్య సంకేతాలను బట్వాడా చేస్తుంది. మెదడు నుంచి అందే ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తుంది. భయానికి గుండె చప్పుడు పెరిగినా, నిద్రలో హృదయ స్పందనలు తగ్గినా... ఇదంతా గుండెకు మెదడుతోనూ, నాడీ వ్యవస్థతోనూ ఉన్న సమన్వయశక్తి వల్లే సాధ్యం అవుతుంది.

ఆలస్యానికి ఆస్కారమే లేని రవాణా వ్యవస్థలా కణాల్లోని వ్యర్థాలను మూత్రపిండాలు, కాలేయం, ఊపిరితిత్తులకు తరలిస్తుంది.

...ఏ కారణంతో అయినా గుండె మొరాయిస్తే, సకల సేవలకూ అంతరాయం ఏర్పడుతుంది. కణాలకు ఆక్సిజన్ అందదు, ఒంటికి పోషకాలు లభించవు. శరీరంలోని ప్రతి వ్యవస్థా ప్రమాదంలో పడిపోతుంది. మనిషి తీవ్ర అలసటకు గురవుతాడు, ఊపిరి ఆడదు, స్పృహ తప్పుతుంది. పరిస్థితి ప్రాణాంతకంగానూ మారవచ్చు. కొన్నిసార్లు, గుండె నిక్షేపంగానే ఉన్నా– ఇతర వ్యవస్థల వైఫల్యమూ దాన్ని ఇబ్బంది పెడుతుంది. పొరుగునే ఉన్న ఊపిరితిత్తులు సమస్యల పాలైనప్పుడు సైతం గుండె సమర్థత దెబ్బతింటుంది. ఎందుకంటే... ఊపిరితిత్తులు సహకరించకపోతే మంచి రక్తాన్ని చేరవేయలేదు, చెడు రక్తాన్ని వెనక్కి తీసుకురాలేదు. థైరాయిడ్ వ్యవస్థలో లోపాలూ గుండెను కష్టాలపాలు చేస్తాయి. ఈ గ్రంథి హృదయ స్పందనల నియంత్రణలో 'ట్రాఫిక్ సిగ్నల్'లా పని చేస్తుంది. థైరాయిడ్ హార్మోన్ల హెచ్చుతగ్గుల వల్ల లబ్-డబ్‌లు కొన్నిసార్లు అసాధారణంగా పెరిగి పోతాయి, కొన్నిసార్లు అనూహ్యంగా పడిపోతాయి. ఇందులో ఏ ఒక్కటి జరిగినా మనిషి ఆసుపత్రి పాలు కావాల్సిందే. మూత్రపిండాల వైఫల్యంతో రక్తంలో పొటాషియంతోపాటూ ఇతర ఎలక్ట్రోలైట్ల అసమతుల్యత ఏర్పడుతుంది. ఇదీ గుండెను ప్రభావితం చేసే పరిణామమే. అందుకే పరిపూర్ణ ఆరోగ్యం కోసం గుండెనూ, గుండె మనుగడ కోసం మొత్తంగా శరీర వ్యవస్థనూ జాగ్రత్తగా కాపాడుకోవాలి.

ఓ సంస్థా... వెళ్లొస్తా!

ఆరు 'ఎస్'లూ... తొమ్మిది 'నో'లూ!

మనం తినే తిండి, తాగే పానీయాలు, అనుసరించే అలవాట్లు, భరించే ఒత్తిళ్లు... గతి తప్పితే గుండె బలహీనపడుతుంది. హృదయ స్పందనలు దారితప్పుతాయి. ఆ ఇబ్బంది తలెత్తకుండా ఉండాలంటే ఈ ఆరు 'ఎస్'లకూ 'నో' చెప్పాలి... సాల్ట్ (ఉప్పు), స్ట్రెస్ (ఒత్తిడి), స్పిరిట్ (మద్యం), స్మోకింగ్ (ధూమపానం), సెడెంటరీ లైఫ్‌స్టైల్ (అనారోగ్యకరమైన జీవనశైలి), షుగర్ (చక్కెర). ఇదే విషయాన్ని ఇంకోలా చెబుతూ... ఈ తొమ్మిది శత్రువులనూ దరిదాపుల్లోకి కూడా రానివ్వకూడదని హెచ్చరిస్తారు – హైపర్‌టెన్షన్, హైకొలెస్ట్రాల్, మధుమేహం, ఊబకాయం, అనారోగ్యకరమైన ఆహారం, బొత్తిగా వ్యాయామం లేని జీవన విధానం, తీవ్ర ఒత్తిడి, మద్యపాన వ్యసనం, ధూమపానం. అధిక రక్తపోటు హృదయ స్పందనల్ని ప్రమాదకరంగా మార్చేస్తుంది. మధుమేహం గుండె కండరాల్ని దారుణంగా దెబ్బతీస్తుంది. పొగాకు అలవాటు ధమనుల బ్లాకేజీ ద్వారా గుండె రుగ్మతలకు కారణం అవుతుంది. మితిమీరిన మద్యపానం ఒంట్లో చెడు కొవ్వును పేర్చేస్తుంది. దీంతో రక్తనాళాలకు ఆక్సిజన్, రక్తం సరఫరా తగ్గిపోయి... గుండె ఇబ్బందుల పాలు అవుతుంది. వ్యాయామానికి స్థానమే లేని అపసవ్య జీవనశైలి, ఉప్పులూ చక్కెరలూ రిఫైన్డ్ కార్బోహైడ్రేట్లూ కుమ్మరించిన ఆహారం... ఏదో ఓ రూపంలో గుండెకు గునపపుపోట్లు పొడుస్తాయి. ఆరు మార్గాలైనా, తొమ్మిది హెచ్చరికలైనా... ఒకటే లక్ష్యం – గుండెను కాపాడుకోవడం.

కార్పొరేట్... పనిమనిషి!

ఆ మూడూ... ముప్పే!

'హార్ట్ ఎటాక్', 'హార్ట్ ఫెయిల్యూర్', 'కార్డియాక్ అరెస్ట్' – ఈ మూడూ పైపైకి ఒకేలా కనిపించినా... వాటి కారణాలూ, తీవ్రతలూ వేరువేరుగా ఉంటాయి. ధమనుల్లో కొవ్వు, కొలెస్ట్రాల్ లాంటివి పేరుకుపోయి ఆ మార్గానికి అడ్డంకులు ఏర్పడినప్పుడు... గుండె కండరాలు తీవ్రంగా దెబ్బతింటాయి. ఆ భాగానికి ఆక్సిజన్ అందదు. ఈ పూడికలు చిట్లిపోయి, రక్తస్రావమై రక్తంగడ్డలు ఏర్పడవచ్చు. దీంతో ఉన్నట్టుండి గుండెకు రక్త సరఫరా ఆగిపోతుంది. ఈ పరిస్థితే 'హార్ట్ ఎటాక్' లేదా 'గుండెపోటు'. అధిక రక్తపోటు, మధుమేహం, ఊబకాయం తదితర ప్రభావాల వల్ల గుండె పంపింగ్ వ్యవస్థ బలహీనపడటాన్ని 'గుండె వైఫల్యం' అంటారు. ఇదే 'హార్ట్ ఫెయిల్యూర్'. గుండెలోని ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ కారణంగానే, లబ్-డబ్ ప్రక్రియ లయబద్ధంగా, నిరంతరాయంగా సాగిపోతుంది. ఆ కరెంటు సరఫరా ఆగిపోతే... గుండె స్తంభించినట్టు! ఈ ఇబ్బందినే 'కార్డియాక్ అరెస్ట్'గా వ్యవహరిస్తారు. ఆక్సిజన్ కొరత, గుండె కండరాల వైఫల్యం, ప్రమాదాల్లో తీవ్ర గాయాలు... ఈ సంక్షోభానికి అనేక కారణాలు. మిగిలిన రెండింటితో పోలిస్తే ఇది తక్షణ ప్రాణాపాయ సమస్య. హృదయ స్పందన అనేది చాలా సున్నితమైన వ్యవహారం. గుండె విషయంలో ఏ చిన్న అసౌకర్యాన్నీ తేలిగ్గా తీసుకోకూడదు. ఊపిరి ఆడకపోవడం, ధారాపాతమైన చెమటలు, ఛాతీలో ఒత్తిడి, తలతిరగడం... తదితర లక్షణాల్ని నిర్లక్ష్యం చేయకూడదు. పొట్ట చుట్టుకొలత పెరిగిపోవడం, ఎత్తు-బరువు నిష్పత్తి (బీఎంఐ)లో భారీ తేడాలు, ఫ్యాటీలివర్, అధిక రక్తపోటు, మధుమేహం, మోతాదుకు మించిన ట్రైగ్లిజరైడ్లు... ఇందులో ఏ కొన్ని సంకేతాలు కనిపించినా, మరింత జాగ్రత్తగా ఉండాల్సిన సమయం వచ్చిందని అర్థం చేసుకోవాలి. వైద్యుల సిఫార్సుతో... కరొనరీ క్యాల్షియం స్కోర్ టెస్ట్, లిపోప్రొటీన్-ఎ టెస్ట్, స్ట్రెస్ టెస్ట్, సి-రియాక్టివ్ ప్రొటీన్ టెస్ట్ (సీఆర్‌పీ) తదితర వైద్య పరీక్షలు చేయించుకోవాలి. ఆరోగ్యాన్ని కోల్పోయి తిరిగి పొందడం – యుద్ధం చేసి గెలవడం లాంటిది. పరిస్థితి అంతవరకూ రాకుండా జాగ్రత్తపడటం– యుద్ధం చేయకుండానే విజయం సాధించడంతో సమానం. ముందస్తు వైద్య పరీక్షలు రెండో వ్యూహంలో భాగం.

కుటుంబ చరిత్ర!

జన్యువులు మనిషి రూపురేఖల్నే కాదు... గుండె ఆరోగ్యాన్నీ నిర్ణయిస్తాయి. హృద్రోగాలు... తోబుట్టువులకు ఉన్నప్పుడు 40 శాతం వరకూ, తల్లిదండ్రులకు ఉన్నప్పుడు 60-75 శాతం వరకూ ఆ రిస్క్ మననూ చుట్టుముట్టినట్టే. అమ్మ, నాన్న, పెదనాన్న, బాబాయి మొదలైన సమీప రక్తసంబంధీకుల్లో ఎక్కువ మంది... పురుషులైతే 55 ఏళ్లలోపు, మహిళలైతే 65 ఏళ్లలోపు గుండెపోటుకు గురైన దాఖలాలు ఉన్నప్పుడు – ఆ కుటుంబానికి హృద్రోగ చరిత్ర ఉన్నట్టు భావించాలని నిపుణులు చెబుతారు. గుండె సమస్యలకు ప్రధాన కారణమైన హైపర్‌టెన్షన్ కూడా కొన్ని కుటుంబాల్లో వారసత్వంగా వస్తుంది. ఎంత ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరిస్తున్నా... కొందరిలో మంచి కొలెస్ట్రాల్ తక్కువగా ఉంటుంది, చెడు కొలెస్ట్రాల్ భారీగా పేరుకుపోతుంది. నేరుగా హృద్రోగ చరిత్ర లేకపోయినా, ఇలాంటి ప్రమాదకర లక్షణాలు వారసత్వంగా సంక్రమించే కుటుంబాలు గుండె జబ్బుల బారినపడే ఆస్కారం ఎక్కువ. లిపోప్రొటీన్ (ఎ) కూడా చెడు కొలెస్ట్రాల్ లాంటిదే. ఇదీ వారసత్వ గుండెపోట్లకు ఓ కారణమే. అలా అని, ఏ ఒక్క పరిమితితోనో గుండె హఠాత్తుగా మూలనపడిపోదు. మిగతా చెడు ప్రభావాలు తోడైనప్పుడు మాత్రం... దాన్నొక ప్రమాద సంకేతంగా భావించాల్సిందే. నిజానికి, వారసత్వ అనారోగ్యాల నుంచి దాదాపుగా ఎవరూ తప్పించుకోలేరు. కానీ, జీవనశైలి సర్దుబాట్లతో ఆ తీవ్రతను తగ్గించుకోగలరు. ఎవరి ఇంట్లో పుట్టాలో మనం నిర్ణయించుకోలేం. కానీ ఎలా జీవించాలో నిర్ణయించుకోగలం.

ఆహారమే ఆరోగ్యం!

ఆహారంలో ఔషధ గుణాలు ఉన్నప్పుడు, పళ్లెమే ఫార్మసీ అవుతుంది. ప్రతి ముద్దా మందుబిళ్లలా పనిచేస్తుంది. చిన్నాచితకా సమస్యలు ఉత్పన్నమైనా, ఓ దశ వరకూ శరీరమే తనంతట తాను పరిష్కరించుకుంటుంది. ప్రత్యేకించి, పీచుపదార్థాలు అధికంగా ఉన్న ఆహారంతో గుండె సమస్యలను ఇరవై శాతం వరకూ నియంత్రించవచ్చని 'కార్డియో వాస్క్యులర్ జర్నల్'లో ప్రచురితమైన తాజా వ్యాసం భరోసా ఇస్తోంది. ఆహారంలోని ఫైబర్ అర్థంలేని ఆకలిని వదలగొట్టి, చిరుతిళ్ల వైపు మనసు మళ్లకుండా చేస్తుంది. దీనివల్ల ఊబకాయం నియంత్రణ సులభం అవుతుంది. ఫైబర్‌కు గ్లైసిమిక్ ఇండెక్స్‌ను తగ్గించే గుణం ఉంటుంది కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయి కూడా అదుపులో ఉంటుంది. ఈ రెండూ గుండెకు బలాన్నిచ్చే విషయాలే. వివిధ చిరుధాన్యాలూ, పప్పులూ, ఆకుకూరలూ, క్యాబేజీ క్యాలీఫ్లవర్ లాంటి కూరగాయలూ... ఫైబర్‌తో సమృద్ధమైనవే. ఉప్పు, చక్కెర, మైదాలను 'మూడు తెల్ల విషాలు'గా పరిగణిస్తుంది వైద్య ప్రపంచం. వాటి మోతాదును క్రమంగా అయినా తగ్గించుకోవాల్సిందే. పాలకూర, బీన్స్, బ్రోకలీలాంటి పొటాషియం సమృద్ధిగా ఉన్న ఆహారం రక్తపోటు వ్యవస్థలో లోపాలను సవరించి గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్‌ను అందించే అవిసె గింజల్లాంటివి హృదయ స్పందనల లోపాలను పరిహరిస్తాయి. ప్రొటీన్... చెడు కొలెస్ట్రాల్‌కు అడ్డుకట్ట వేయడంలో తనవంతుగా సహకరిస్తుంది. 'ట్రిప్టోఫాన్' అనే అమినో యాసిడ్ అధికంగా ఉన్న పప్పు, చేపలు, గుడ్డు, సోయా మొదలైన పదార్థాలు 'సెరొటోనిన్' హార్మోన్ విడుదలలో సాయపడి, ఒత్తిడిని దూరం చేస్తాయి. గుండెకు ఉత్తేజాన్ని ఇస్తాయి. గుండెలోని సహజ విద్యుత్ వ్యవస్థకు పొటాషియం, మెగ్నీషియం ఇంధనం లాంటివి. ఈ రెండు పోషకాల లోపమూ 'కార్డియాక్ అరెస్ట్'కు ఓ కారణమని చెబుతారు. 'ఫాల్ ఇన్ లవ్ విత్ ఫుడ్స్ దట్ లవ్ యు బ్యాక్'... అంటారు పోషక నిపుణులు. మనల్ని ప్రేమించే ఆహారాన్నే మనం ప్రేమించాలి! మనకు హాని కలిగించే రుచులకు 'బ్రేకప్' చెప్పేయాలి.

కంటినిండా నిద్ర

నిద్ర కొరత, గుండె జబ్బులు... ఒకదానితో ఒకటి ముడిపడిన విషయాలు. గుండె ప్రధాన శత్రువుల్లో నిద్రలేమి కూడా ఒకటని అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ప్రకటించింది. ప్రతి మనిషికీ ఏడు నుంచి తొమ్మిది గంటల నిద్ర అవసరం. నిద్రలేమి రక్తపోటును పెంచుతుంది. ఇన్సులిన్ నిరోధకతను అధికం చేస్తుంది. ఒత్తిడితో ముడిపడిన కార్టిసాల్ హార్మోన్ ఊటను కూడా ప్రేరేపిస్తుంది. ఇవన్నీ గుండెకు ప్రత్యర్థులే. ధమనుల్లో కొవ్వు పేరుకుపోయేలా చేస్తాయి. నిద్ర తగ్గేకొద్దీ హార్మోన్ వ్యవస్థ అతలాకుతలం అవుతుంది. ఆ పరిస్థితి అరిత్మియా (హృదయ స్పందనల్లో తీవ్ర హెచ్చు తగ్గులకు)కు కారణం అవుతుంది. అలా అని, నిద్ర మాత్రల్ని ఆశ్రయించకూడదు. మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదు. ఇన్‌సోమ్నియా లాంటి రుగ్మతలు ఉన్నవారు, సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యం చేయించుకోవాలి. అలసిన శరీరాలకు ఇట్టే నిద్రపట్టేస్తుంది కాబట్టి, నిత్య జీవితంలో శారీరక శ్రమకు చోటివ్వాలి. నిలబడే శక్తి ఉన్నప్పుడు, ఎక్కువ సేపు కూర్చోకూడదు. నడిచే సత్తువ ఉన్నప్పుడు, ఊరికే నిలబడకూడదు. కదలికను మించిన కసరత్తు లేదు. పారే నీళ్లు ఎంత శుభ్రంగా ఉంటాయో, కదిలే మనిషీ అంతే ఆరోగ్యంగా ఉంటాడు. వారానికి కనీసం 150 నిమిషాల వ్యాయామం తప్పనిసరి అని ప్రపంచ ఆరోగ్య సంస్థ గతంలోనే వెల్లడించింది.

ఆ అరవై నిమిషాల్లో...

గుండెపోటు వచ్చినప్పుడు, కరోనరీ ధమనిలో రక్త ప్రవాహం మందగిస్తుంది. గుండె కండరాలకు



ప్రాణవాయువు, పోషకాల సరఫరా తగ్గిపోతుంది. దీంతో కణాలు ఆక్సిజన్ కోసం అలమటిస్తాయి. అందుకు సంకేతంగా ఛాతీనొప్పి, ఒత్తిడి, చెమటలు, శ్వాసలో ఇబ్బందులు మొదలవుతాయి. క్రమంగా గుండె కండరాలు క్షీణిస్తాయి. పంపింగ్ సామర్థ్యం పడిపోయి, గుండె వివిధ భాగాలకు రక్తాన్ని పంపలేకపోతుంది. ఈ మార్పు 'కార్డియాక్ అరెస్ట్'కు దారితీసే ప్రమాదమూ ఉంది. ఇలాంటి సందర్భాల్లో వీలైనంత త్వరగా నష్టనివారణ చర్యలు చేపట్టాలి. దగ్గర్లోని మంచి ఆసుపత్రికి తీసుకెళ్లాలి. ఇదంతా మొదటి అరవై నిమిషాల్లోపే జరిగితే మరింత సురక్షితం. కాబట్టే, తొలి గంటను 'గోల్డెన్ అవర్'గా పరిగణిస్తారు. అది కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు, సుశిక్షితుల సాయంతో కార్డియోపల్మనరీ రిసిసిటేషన్ (సీపీఆర్) లాంటి ఉపశమన మార్గాల ద్వారా మెదడుకూ, ఇతర ముఖ్య భాగాలకూ రక్త సరఫరాను కొనసాగించే ప్రయత్నం చేయాలి. అదీ తక్షణమే మొదలు కావాలి. ఎందుకంటే, రెండు నుంచి నాలుగు నిమిషాల్లో మెదడుకు ఆక్సిజన్ సరఫరా ఆగిపోతుంది. నాలుగు నుంచి ఆరు నిమిషాల్లో మెదడు పనితీరు దెబ్బతింటుంది. ఆరు నుంచి పది నిమిషాల్లో రోగి మరణానికి చేరువ అవుతాడు. అందుకే, ఆ ఐదు నిమిషాలనూ 'ప్లాటినం సెకన్స్'గా పరిగణిస్తారు.

పాపం పసిగుండెలు!

భారతదేశంలో ప్రతి వందమంది పసిబిడ్డల్లో ఒకరికి హృద్రోగ సమస్యలు బయటపడుతున్నట్టు తాజా గణాంకాలు చెబుతున్నాయి. గుండె గదుల మధ్య గోడలకు రంధ్రాలు, కవాటాల సమస్యలు... ఇలా ఏదో ఓ ఇబ్బందితో ఏటా రెండు నుంచి రెండున్నర లక్షలమంది జన్మిస్తున్నారు. జన్యు సంబంధమైన లోపాలే కాదు, గర్భిణుల్లో పోషకాల కొరత కూడా ఇందుకు కారణమే. నవజాత శిశువులో సహజమైన చురుకుదనం లోపించినా, శ్వాస సమస్యలు దృష్టికి వచ్చినా, శరీర భాగాలు రంగు మారినట్టు అనిపించినా... ఇవేకాదు ఇంకే అసాధారణ లక్షణం కనిపించినా వెంటనే వైద్యుల్ని సంప్రదించడం సురక్షితం. జన్మతః ఎలాంటి సమస్యలూ లేకపోయినా... ఎదిగేకొద్దీ చిరుతిళ్ల కారణంగానో, ఆటపాటలు లేకపోవడం వల్లనో బరువెక్కిపోతున్న వారి సంఖ్యా తక్కువేం కాదు. వరల్డ్ డయాబిటిస్ అట్లాస్ ప్రకారం... దేశంలో దాదాపు నాలుగు కోట్ల మంది పసివాళ్లు ఊబకాయ పీడితులే. పందొమ్మిదేళ్లలోపు కౌమార బాలబాలికల్లో ఎనిమిది శాతం వరకూ అధిక రక్తపోటుతో ఇబ్బంది పడుతున్నారని 'ఇండియన్ జర్నల్ ఆఫ్ పీడియాట్రిక్స్' అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ఇలాంటి గుండెలు యవ్వనం నాటికే బలహీనపడతాయి. ఏ కాస్త తేడా వచ్చినా నడివయసులోనే ఆగిపోతాయి.

మనసా జాగ్రత్త!

నడివయసు... సంక్షోభం!

ఒత్తిడి, భయం, అభద్రత, ప్రేమరాహిత్యం... మనిషిలోని ప్రతి నెగెటివ్ ఉద్వేగమూ గుండెను గాయపరిచేదే. హృద్రోగానికీ, మానసిక పరిస్థితికీ 26 నుంచి 40 శాతం వరకూ సంబంధం ఉన్నట్టు నిపుణులు గుర్తించారు. విపరీతమైన ఆందోళనలో ఉన్నప్పుడూ, తట్టుకోలేనంత ఒత్తిడికి గురవుతున్నప్పుడూ శరీరంలో అడ్రినలిన్ హార్మోన్ ఊట పెరుగుతుంది. ఆ ప్రభావంతో హృదయ స్పందనల వేగం ఎక్కువ అవుతుంది. దీనివల్ల గుండె సమస్యలు ఉత్పన్నం అవుతాయి. ఆత్మీయుల మరణాలు, అనూహ్య పరిణామాలు, భూకంపాలు, అంతులేని భయాలు, మితిమీరిన ఆవేశం... 'బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్'లాంటి రుగ్మతలకు దారి తీస్తాయి. దీనివల్ల గుండె కండరాలు బలహీనపడతాయి. ఆ దుస్థితిని కొనితెచ్చుకోకూడదు. వీలైనంత వరకూ ఆత్మీయుల సమక్షంలో గడపాలి. హాయిగా నవ్వుకోవాలి. దీన్నే వైద్య నిపుణులు 'టాక్ థెరపీ'గా వ్యవహరిస్తారు. మొక్కలూ, పెంపుడు జంతువులతో కాలక్షేపమూ ఇంతే ఉపశమనాన్ని ఇస్తాయి. అలా అని, ఒత్తిళ్లకు భయపడి, సర్వసంగపరిత్యాగుల్లా బతికేయమని చెప్పడమూ సరికాదు. వృత్తి, ఉద్యోగాల్లో ఎంతోకొంత ఒత్తిడి ఉంటుంది. కాకపోతే, మనం అవసరానికి మించి స్పందిస్తున్నాం. అనవసరమైన ఆందోళనకు బుర్రలో చోటు ఇస్తున్నాం. ఏం జరిగింది అనేదానికంటే, ఆ జరిగిన దాన్ని ఎలా స్వీకరిస్తున్నాం, ఎంత తీవ్రంగా స్పందిస్తున్నాం అన్నదే ఇక్కడ ముఖ్యం. ఆ సమాచారమే గుండెకు చేరుతుంది.



ముందుజాగ్రత్త.. చికిత్స... శస్త్ర చికిత్స!

మొదటి రెండు దారులూ శాశ్వతంగా మూసుకుపోయినప్పుడు, మూడో పరిష్కారమే అనివార్యం అవుతుంది. ఆ పరిస్థితే వస్తే... ఆశావాదంతో ఆపరేషన్ థియేటర్‌లో అడుగుపెట్టాలి. సర్జరీ గాట్లను జీవనశైలి వైఫల్యానికి గుర్తులుగా భావించి కుమిలిపోకూడదు. పునర్జన్మను ప్రసాదిస్తూ సృష్టికర్త చేసిన సంతకాలుగా ఊహించుకుని సంతోషపడాలి. 'ఇక నుంచి జాగ్రత్తగా ఉంటాను మిత్రమా!' అని గుండెకు వాగ్దానం చేయాలి. మనం మాట తప్పితే, గుండె అదుపు తప్పుతుంది. స్పందించడం మానేస్తుంది. ప్లీజ్... డోంట్ మిస్ ఎ బీట్!

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 30,2026

చరిత్ర సృష్టించిన షూటర్ నీరూదండా..



ఆసియా క్రీడల్లో వ్యక్తిగత విభాగంలో తొలి స్వర్ణం

ఆసియా క్రీడల్లో 10వరోజు భారత్ గన్ గట్టిగా పేలింది. 2026 సీజన్‌లో వ్యక్తిగత విభాగంలో స్వర్ణం లోటు తీర్చి చరిత్ర సృష్టించారు షూటర్ నీరూదండా. మహిళల ట్రాప్ షూటింగ్‌లో నీరూ తొలిస్థానంలో నిలిచి.. పసిడిని చేజిక్కించుకున్నారు. ఈ విజయంతో ఆసియా క్రీడల్లో భారత్‌కు ఐదో బంగారు పతకం సొంతమైంది . ఇప్పటికే మహిళల ట్రాప్ షూటింగ్ టీమ్ ఈవెంట్‌లో నీరూ రజత పతకాన్ని దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఆ బృందంలో ఆమెతో పాటు ఆషిమా అహ్లావత్, మనీషా కీర్ ఉన్నారు.

ఈ ఆసియా క్రీడల్లో మహిళల క్రికెట్ ఫైనల్‌లో హర్మన్ ప్రీత్ సేన అద్భుత విజయంతో తొలి స్వర్ణాన్ని దక్కించుకోగా.. 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సురుచి సింగ్, కమల్‌జీత్ జంట పసిడి సొంతం చేసుకుంది. ఇక కబడ్డీలో మహిళల, పురుషుల టీమ్‌లు పసిడి కూతపెట్టాయి. అయితే ఇవన్నీ టీమ్ ఈవెంట్స్. నీరూ స్వర్ణంతో పతకాల పట్టికలో భారత్ ఒక స్థానం ముందుకు వెళ్లింది. 5 బంగారు, 21 రజత, 21 కాంస్య పతకాలతో 11 స్థానంలో నిలిచింది.

ఖాళీ టిన్నులకు గురిపెట్టి.. ఇప్పుడు స్వర్ణం పట్టిన ఆర్మీ ఆఫీసర్

షూటింగ్ సంచలనం నీరూదండా.. హరియాణాలోని జింద్ ప్రాంతానికి చెందినవారు. ఆమె కుటుంబానిది గ్రామీణ నేపథ్యం. తన కజిన్ లక్షయ్ షెరాన్ (ఝుఎంఫ్ఝుఎ ఫ్రాష్ట్రవశీఝీఅ) 2018 ఆసియా గేమ్స్‌లో ట్రాప్ షూటింగ్‌లో రజత పతకం గెలిచాడు. అతడి ఆటను చిన్నతనం నుంచి చూస్తూ పెరిగారు నీరూ. ఆ ఆసక్తే ట్రాప్ షూటింగ్‌ను సీరియస్‌గా తీసుకునేలా చేసింది. లక్షయ్ సహకారం కూడా తోడైంది. అతడు ఇచ్చిన తుపాకీతో సాధన ప్రారంభించారు. అంతేగాకుండా తన కుటుంబానికి చెందిన డబుల్ బ్యారెల్ తుపాకీతో ఖాళీ టిన్ ్(అఅ ఝుఅం)లకు గురిపెట్టి ప్రాక్టీస్ చేసేవారు. మెరుగైన శిక్షణ కోసం హరియాణా నుంచి మధ్యప్రదేశ్ వచ్చి షూటింగ్ అకాడమీలో చేరారు. ఆ శిక్షణే ఆమె అంతర్జాతీయ వేదికలపై మెరిసే దిశగా తీర్చిదిద్దింది.

గణాంకాల కోసం ఆడితే ఇంతకాలం కొనసాగలేం..: కోహ్లీ

2022లో క్రొయేషియాలో జరిగిన వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో అరంగేట్రం చేశారు. 2025లో ఆసియా ఛాంపియన్‌షిప్‌లో తొలి బంగారు పతకాన్ని గెల్చుకున్న ఆమె.. 2026 ఇటలీలో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్‌లో వ్యక్తిగత విభాగంలో స్వర్ణాన్ని ఎగరేసుకుపోయారు. ఈ అంతర్జాతీయ టోర్నీలో ట్రాప్ షూటింగ్‌లో స్వర్ణం గెలిచిన తొలి భారతీయురాలిగా నిలిచారు. ఇప్పుడు మళ్లీ 2026 ఆసియా క్రీడల్లో వ్యక్తిగత విభాగంలో తొలి బంగారు పతకాన్ని అందించి.. చరిత్ర సృష్టించారు. ఒకవైపు ఆటలో రాణిస్తూనే దేశ సేవ చేస్తున్నారు. భారత సైన్యంలో నాయబ్ సుబేదార్ (ఝీఅఎ ఫాబఎవఝుతీ) హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు. మధ్యప్రదేశ్‌లో మవూలోని ఆర్మీ మార్క్‌మ్యాన్‌షిప్ యూనిట్‌లో శిక్షణ పొందుతోన్న నీరూ క్రీడా ప్రయాణంపై ప్రశంసల జల్లు కురుస్తోంది.



గణాంకాల కోసం ఆడితే ఇంతకాలం కొనసాగలేం..: కోహ్లీ

వ్యక్తిగత రికార్డుల కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అన్నాడు. విండీస్‌తో తొలి వన్డేలో సెంచరీతో చెలరేగిన విరాట్.. ఈ ఫార్మాట్‌లో 15 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ.. ఈ మైలురాయి తనకు ప్రత్యేకమైనదే అయినప్పటికీ.. జట్టు విజయంతో దానిని అందుకోవడం మరింత సంతోషంగా ఉందని చెప్పాడు. "వ్యక్తిగతంగా ఎన్ని పరుగులు చేశామనేది ముఖ్యం కాదు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా జట్టును గెలిపించేందుకు కృషి చేయాలి. నేను ఎప్పుడూ అదే పట్టుదలతో ఆడుతా. గణాంకాల కోసం ఆడితే ఇంతకాలం కొనసాగలేం. రికార్డుల కోసం ప్రయత్నిస్తే ప్రధాన లక్ష్యాన్ని పక్కన పెట్టాల్సి వస్తుంది" అని ఈ రికార్డుల రారాజు పేర్కొన్నాడు.

కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తో కలిసి బ్యాటింగ్ చేయడంపై కోహ్లీ స్పందించాడు. "గిల్‌తో నాకు ఎప్పటి నుంచో మంచి అనుబంధం ఉంది. అతనికి ఆటపై స్పష్టమైన అవగాహన ఉంది. అందుకే బ్యాటింగ్ సమయంలో ఇద్దరం ఎక్కువగా మాట్లాడుకోం. అవసరమైనప్పుడు మాత్రమే నా అనుభవంతో సూచనలు ఇస్తా. ఒత్తిడి సమయంలో సీనియర్ ఆటగాళ్లు జట్టులో సానుకూల వాతావరణం కల్పించాలి. సీనియర్లు నవ్వుతూ, సరదాగా ఉంటే మిగతా ఆటగాళ్లలోనూ ఒత్తిడి తగ్గుతుంది. పెద్ద మ్యాచ్ అయినా ప్రశాంతంగా.. ఆత్మవిశ్వాసంతో ఆడొచ్చనే నమ్మకం వస్తుంది" అని చెప్పుకొచ్చాడు.

11 ఏళ్లకే మహిళా గ్రాండ్‌మాస్టర్



లండన్: అత్యంత పిన్న వయసులో మహిళా గ్రాండ్‌మాస్టర్ హోదా సాధించిన ప్లేయర్‌గా భారత సంతతికి చెందిన బోధన శివానందన్ రికార్డు సృష్టించింది. ఈ బ్రిటన్ అమ్మాయి 11 ఏళ్లకే డబ్ల్యూజీఎం అయింది. లండన్‌లో పాఠశాల విద్యార్థిని అయిన బోధన.. ఉజ్బెకిస్థాన్‌లో ముగిసిన చెస్ ఒలింపియాడ్‌లో ఇంగ్లాండ్‌కు ప్రాతినిధ్యం వహించింది. 11 రౌండ్లలో 8 పాయింట్లతో టోర్నీలో ఆ దేశం తరపున అత్యుత్తమ ప్లేయర్‌గా నిలవడమే కాదు.. డబ్ల్యూజీఎంకు అవసరమైన చివరి నార్మ్‌నూ ఆమె సాధించింది. ఈ క్రమంలో బోధన.. 12 ఏళ్లకే మహిళా గ్రాండ్‌మాస్టర్ అయి రికార్డు నెలకొల్పిన కేథరినా లాగ్నో (రష్యా)ను అధిగమించింది.

పంచ్ అదిరింది.. 3 పతకాలు

ఆసియా క్రీడల్లో సోమవారం భారత బాక్సర్లు పతక పంచ్‌లు విసిరారు. లవ్లీనా బోర్గోహెయిన్, ప్రియా ఘంఘాస్, కపిల్ ఫోఖరియా సెమీఫైనల్ చేరడంతో దేశానికి మూడు పతకాలు ఖాయమయ్యాయి. మహిళల క్వార్టర్‌ఫైనల్లో లవ్లీనా (75కేజీ) 5-0తో దక్షిణ కొరియాకు చెందిన సియాంగ్ సూయాన్‌పై విజయం సాధించింది. గత క్రీడల్లో లవ్లీనా రజతం గెలిచింది. "జపాన్ నాకెంతో ప్రత్యేకమైంది. జపాన్ వల్లే నా జీవితం మారిపోయింది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలిచా. హాంగ్‌జౌ (చైనా)లో కిందటి ఆసియా క్రీడల్లో రజతం నెగ్గా. ఈసారి పతక రంగును మెరుగుపర్చడానికి ప్రయత్నిస్తా" అని లవ్లీనా వ్యాఖ్యానించింది. మరో క్వార్టర్స్‌లో ప్రియా (60కేజీ) 5-0తో మిజ్గోనా సమదోవా (తజకిస్థాన్)ను ఓడించింది. పురుషుల 90కేజీ క్వార్టర్స్‌లో కపిల్ 5-0తో కిమ్ గిక్చే (దక్షిణ కొరియా)పై గెలిచాడు.



పింకి కంచు మోత

కురాష్ ఆటలో భారత అమ్మాయి పింకి బల్హారా కాంస్యం గెలుచుకుంది. మహిళల 78 కేజీల్లో ప్రిక్వార్టర్స్‌లో బై దక్కించుకున్న పింకి.. క్వార్టర్‌ఫైనల్లో 3-0తో లిమ్ గరామ్ (కొరియా)పై గెలిచి సెమీఫైనల్ చేరింది. తుది నాలుగు జాబితాలో చోటు దక్కించుకోవడం ద్వారా పతకం ఖరారు చేసుకున్న ఆమె సెమీఫైనల్లో 0-5తో సుమిన్ మో (కొరియా) చేతిలో ఓడి కాంస్యంతో సంతృప్తి పడింది. ఆసియా క్రీడల్లో పతకం గెలవడం పింకీకి ఇది రెండోసారి. 2018 ఆసియా క్రీడల్లో ఆమె 52 కేజీల విభాగంలో కంచు పతకం కైవసం చేసుకుంది. "క్వార్టర్‌ఫైనల్ ఆడేటప్పుడు మోకాలికి గాయమైంది. క్వార్టర్స్‌లో కొరియా అమ్మాయితో తలపడ్డా. సెమీఫైనల్‌లోనూ ప్రత్యర్థి కొరియా ప్లేయరే. ఆమెకు తెలుసు నాకు గాయం అయిందని. ఎటాక్ చేసేటప్పుడు పదే పదే మోకాలి భాగంలో కొట్టింది. దీంతో చాలా ఇబ్బందిని ఎదుర్కొన్నా" అని పింకి చెప్పింది. దిల్లీకి చెందిన పింకి.. మామయ్య ప్రోత్సాహంతో ఈ ఆటలోకి వచ్చింది. తొమ్మిదేళ్ల వయసులో మొదట జూడో నేర్చుకుంది. తర్వాత కురాష్‌లోకి వచ్చింది. కురాష్ కూడా మార్షల్ ఆర్ట్స్ ఆట. ఇది చూసేందుకు రెజ్లింగ్ మాదిరే ఉంటుంది. ప్లేయర్లకు శరీరాన్ని మొత్తం కప్పే యూనిఫామ్ ఉంటుంది. రెజ్లింగ్‌లోలా లెగ్ అటాక్ ఉండదు. ఇద్దరు



ఆడకుండానే సెమీస్‌కు శ్రేయస్‌సేన

నగోయా: ఆసియా క్రీడల్లో భారత క్రికెట్ జట్టు మైదానంలోకి అడుగుపెట్టకుండానే.. సెమీస్‌కు చేరుకుంది. డ్రా ప్రకారం అఫ్గానిస్థాన్‌తో నేరుగా క్వార్టర్స్ ఆడాల్సిన టీమ్‌ఇండియా.. వర్షం వల్ల ఆ మ్యాచ్ రద్దు కావడంతో ముందంజ వేసింది. సోమవారం నగోయాలో వర్షం వల్ల భారత్-అఫ్గాన్ పోరు సాధ్యపడలేదు. ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్‌ను రద్దు చేశారు. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో అఫ్గానిస్థాన్ (10) కంటే భారత్ (1) ర్యాంకు మెరుగ్గా ఉండడంతో సెమీస్‌కు చేరుకుంది. హాంకాంగ్‌తో క్వార్టర్‌ఫైనల్ రద్దు కావడంతో పాకిస్థాన్ సైతం ఉత్తమ ర్యాంకు వల్ల సెమీస్‌లో అడుగుపెట్టింది. శ్రీలంక, నేపాల్ మధ్య మంగళవారం జరిగే క్వార్టర్స్‌లో గెలిచిన జట్టుతో టీమ్‌ఇండియా సెమీస్ ఆడుతుంది. ఈ మ్యాచ్ రద్దయితే నేపాల్ కంటే మెరుగైన ర్యాంకులో ఉన్న శ్రీలంక ముందంజ వేస్తుంది.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 30,2026

నేడు కూడా భారీ పతనం దిశగా మార్కెట్ సూచీలు

పశ్చిమాసియాలో చమురు సంక్లోభం నీడలు.. దేశీయ మార్కెట్ సూచీలపై తీవ్ర ప్రభావం

పశ్చిమాసియాలో చమురు సంక్లోభం నీడలు దేశీయ మార్కెట్ సూచీలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. నేడు ఉడయం 10.20 సమయానికి సెన్సెక్స్ (Sensex) 629 పాయింట్లు సష్టపోయి 72,142 వద్ద, నిఫ్టీ (Nifty) 197 పాయింట్లు పతనమై 22,582 వద్ద ట్రేడవుతన్నాయి. క్రమంగా పరుగుతోన్న చమురు ధరలే మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. ఈ యుద్ధాన్ని అమెరికా గెలుస్తుండంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు సూచీల పతనాన్ని వేగవంతం చేశాయి.



ఆసియా మార్కెట్లు కూడా భారీ సష్టాలు

దక్షిణ కోరియా KOSPI	జపాన్ Nikkei 225	హంకాంగ్ Hang Seng	అమెరికా S&P 500
▼ 2.8%	▼ 3.1%	▼ 2.6%	▼ 2.4%



అమెరికాలో ఎస్సార్ గ్రూప్ రూ. 1.4 లక్షల కోట్ల పెట్టుబడులు..

ప్రకటించిన ట్రంప్



భారత్‌కు చెందిన దిగ్గజ వ్యాపార సంస్థ ఎస్సార్ గ్రూప్ అమెరికాలో భారీగా పెట్టుబడులు పెట్టనుంది. యూఎస్‌లో తన అనుబంధ సంస్థ మొసాబి మెటాలిక్స్ ద్వారా 15 బిలియన్ డాలర్లు (రూ.1.4 లక్షల కోట్లు) ఇన్వెస్ట్ చేయనుంది. ఈ విషయాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

అయోవా రాష్ట్రంలో ఉక్కు కార్మాగార నిర్మాణానికి ఎస్సార్ గ్రూప్ ఈ భారీ మొత్తాన్ని సమకూర్చనుంది. ఈ ఉక్కు కార్మాగారం అమెరికా చరిత్రలోనే అతిపెద్దదని ట్రంప్ అభివర్ణించారు. దీనిద్వారా ప్రతి ఏటా 10 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి కానుందని చెప్పారు. దీని నిర్మాణ సమయంలో 6వేల తాత్కాలిక ఉద్యోగాలు, 2000 మందికి శాశ్వత ప్రాతిపదకన మైనింగ్, తయారీ విభాగాల్లో ఉపాధి దొరకనుందని వెల్లడించారు.

టాటా సన్స్ పునర్వ్యవస్థీకరణ!?

ట్రంప్ టారిఫ్ విధానాల వల్లే దేశంలోకి ఈ స్థాయి పెట్టుబడులు వచ్చాయని వాణిజ్య శాఖ మంత్రి హోవార్డ్ లుట్నిక్ పేర్కొనడం గమనార్హం. "ఈ సుంకాలే లేకపోతే ఈ కర్మాగార నిర్మాణం ఉండేదే కాదు" అని టారిఫ్‌లకు, పెట్టుబడులకు ముడిపెట్టారు. స్టీల్ దిగుమతులపై ట్రంప్ యంత్రాంగం 50 శాతం సుంకం విధిస్తోంది. దిగుమతులకు సుంకాలు చెల్లించే బదులు అమెరికాలో తయారీకీ కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని పేర్కొంది.

ఏఐ మోడళ్లు అదుపు తప్పకుండా చెక్ పెట్టే కొత్త సాఫ్ట్‌వేర్..

ఆవిష్కరించిన ఎన్విడియా

మైక్రోసాఫ్ట్, పర్‌ప్లెక్సిటీ, జేపీమోర్గాన్ చేజ్ సహా 100కుపైగా సంస్థలు వినియోగిస్తున్నట్లు ఎన్విడియా వెల్లడి

ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఏఐ మోడళ్లకు నేర్పించి.. ఇప్పుడు అవి అదుపు తప్పుతున్నాయని కృత్రిమ మేధసంస్థల అధిపతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నియంత్రించలేని స్థాయిలో అవి ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయని తమ తప్పును కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్విడియా సంస్థ కీలక ప్రకటన చేసింది . ఆ ఏఐ ఏజెంట్లు అదుపు తప్పకుండా కట్టడిచేసే సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. దానిపేరు ఓపెన్ ఏజెంట్ సేఫ్టీ ప్లాట్‌ఫామ్.

ఈ ఓపెన్ ఏజెంట్ సేఫ్టీ ప్లాట్‌ఫామ్ రెండు కీలక విధులు నిర్వర్తిస్తుంది. ఏఐ ఏజెంట్‌కు ఎంతవరకు అనుమతి ఉందో నిర్ధరించి.. అంతకుమించి పరిమితులు దాటకుండా చూస్తుంది. దీనిని ఓపెన్‌షెల్‌గా చెప్తున్నారు. మరొకటి సెంట్రీ. ఇది చిప్స్‌లో అంతర్గతంగా పనిచేసే నిఘా వ్యవస్థ వంటిది. ఎప్పటికప్పుడు ఏఐ ఏజెంట్ల కార్యకలాపాలను పరిశీలిస్తూ ఉంటుంది. ఏదైనా అనుమానాస్పదంగా కనిపిస్తే.. తక్షణమే అడ్డుకుంటుంది. " ఓపెన్‌షెల్.. ఏజెంట్ చర్యలను నియంత్రిస్తుంది. సెంట్రీ స్వతంత్రంగా వ్యవహరిస్తూ.. అనుమానాస్పద ప్రవర్తనను అరికడుతుంది" అని ఎన్విడియా ఉన్నతాధికారి జస్టిన్ బొయిటానో వెల్లడించారు. ఈ కొత్త సాఫ్ట్‌వేర్ లాంచింగ్ సమయానికే.. మైక్రోసాఫ్ట్, పర్‌ప్లెక్సిటీ, జేపీమోర్గాన్ చేజ్ సహా 100కు పైగా సంస్థలు దీనిని వినియోగిస్తున్నాయని ఎన్విడియా తెలిపింది.

అస్త్ర మోడల్ విడుదలను నిలిపేసిన ఓపెన్‌ఏఐ

సరికొత్త ఏఐ మోడల్ అస్త్ర 6.1 (ఆర్‌తీఖ 6.1) విడుదలను ఓపెన్ ఏఐ సంస్థ నిలిపివేసింది. అంతర్గతంగా నిర్వహించిన పరీక్షల్లో ఈ మోడల్ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడంతో ఈ నిర్ణయం తీసుకుంది.



ఎన్విడియా కొత్త AI సేఫ్టీ ప్లాట్‌ఫామ్

ఏఐ ఏజెంట్లు అదుపు తప్పకుండా కట్టడి చేసే సాఫ్ట్‌వేర్ ఆవిష్కరణ

లిలి'ఓపెన్ ఏజెంట్ సేఫ్టీ ప్లాట్‌ఫామ్'లిలిగా పేరు

ఏఐ ఏజెంట్లకు అనుమతుల పరిమితిని ఓపెన్‌షెల్ నియంత్రిస్తుంది

సెంట్రీ ఏజెంట్ల కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తుంది

అనుమానాస్పద ప్రవర్తన కనిపిస్తే వెంటనే అడ్డుకుంటుంది

ఇళ్లు, కార్యాలయాలకు హైదరాబాద్‌లో భలే గిరాకీ

జులై-సెప్టెంబరు త్రైమాసికంపై స్థిరాస్తి కన్సల్టెంట్ల నివేదికలు



హైదరాబాద్‌లో ఇళ్లు, కార్యాలయ స్థలాలకు గిరాకీ కొనసాగుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జులై- సెప్టెంబరులో కొత్త ఇళ్ల అమ్మకాల్లో 15%, కార్యాలయ లీజింగ్‌లో 47% వృద్ధి లభించిందని స్థిరాస్తి కన్సల్టింగ్ సంస్థలు అనరాక్, కొలియర్స్ ఇండియా తమ నివేదికల్లో వెల్లడించాయి.

కార్యాలయ స్థలాలకు: దేశంలోని 7 ప్రధాన నగరాల్లో కార్యాలయ స్థలాల లీజింగ్, వార్షిక ప్రాతిపదికన 9% పెరిగి 18.7 మిలియన్ చ.అడుగులకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో ఇది 17.2 మి.చ.అడుగులుగా ఉంది. కార్పొరేట్లు, కో-వర్కింగ్ ఆపరేటర్లు వ్యాపార విస్తరణకు మొగ్గుచూపడమే ఇందుకు కారణమని కొలియర్స్ ఇండియా వెల్లడించింది. ఈ ఏడాది జనవరి- సెప్టెంబరులో మొత్తం కార్యాలయ లీజింగ్ 7% పెరిగి 54.4 మిలియన్ చ.అడుగులకు చేరింది. ఇందులో 23% వాటాను కో-వర్కింగ్, మేనేజ్డ్ ఆఫీస్ స్పేస్ ఆపరేటర్లు దక్కించుకున్నారు.

నగరం	జులై-సెప్టెంబరు లీజింగ్ 2025	జులై-సెప్టెంబరు లీజింగ్ 2026(మి.చ.అ.)	వృద్ధి(%)
బెంగళూరు	4.7	5.2	11
దిల్లీ-ఎన్‌సీఆర్	1.6	3.3	106
హైదరాబాద్	1.5	2.2	47
కోల్‌కతా	0.1	0.4	300
ముంబయి	3.0	2.4	-20
పుణె	3.7	3.2	-14
చెన్నై	2.6	2.0	-23
మొత్తం	17.2	18.7	9

నగరం	జులై-సెప్టెంబరు అమ్మకాలు 2025	జులై-సెప్టెంబరు అమ్మకాలు 2026	వృద్ధి(%)
ముంబయి	30,260	31,750	5
బెంగళూరు	14,835	16,670	12
హైదరాబాద్	11,305	12,970	15
పుణె	16,620	15,690	-6
దిల్లీ-ఎన్‌సీఆర్	13,920	13,765	-1
చెన్నై	6,010	5,395	-10
కోల్‌కతా	4,130	3,980	-4
మొత్తం	97,080	1,00,220	3

జీసీసీల హవా: టెక్నాలజీ, బ్యాంకింగ్, ఆర్థిక సేవల (బీఎఫ్ఎస్ఐ) రంగాలతో పాటు విదేశీ కంపెనీలు.. గ్లోబల్ క్యాపబిలిటీ కేంద్రాల (జీసీసీల)ను మనదేశంలో ఏర్పాటు చేయడమే కార్యాలయ స్థలాలకు గిరాకీ పెంచుతోంది. 2026 ప్రథమార్థంలో ఫ్లెక్స్ సీట్ లీజింగ్‌లో 44% వాటా జీసీసీలదే. 2026 పూర్తి సంవత్సరానికి మొత్తం లీజింగ్ 7.5- 8 కోట్ల చ.అడుగులకు చేరే అవకాశం ఉంది.

గృహ విక్రయాలు ఏ రూ.1.55 లక్షల కోట్లు దేశంలో అగ్రగామి 7 నగరాల్లో జులై-సెప్టెంబరులో 1,00,220 ఇళ్లు/ఫ్లాట్లు విక్రయమయ్యాయని అనరాక్ తెలిపింది. గతేడాది ఇదే సమయంలో అమ్ముడైన 97,080 యూనిట్ల కంటే ఇవి 3% ఎక్కువ. విలువ పరంగా రూ.1.52 లక్షల కోట్ల నుంచి 2% వృద్ధితో రూ.1.55 లక్షల కోట్లకు చేరాయి. ఇళ్ల ధరలు సగటున 7% పెరిగాయి.

7 నగరాల అమ్మకాల్లో ముంబయి మెట్రోపాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్), బెంగళూరు నగరాలు కలిపే 48% వాటా నమోదుచేశాయి. ఈ త్రైమాసికంలో కొత్తగా మార్కెట్‌లోకి వచ్చిన ఇళ్ల సంఖ్య 18% పెరిగి 1,14,320కు చేరింది. దసరా, దీపావళి పండగల సీజన్ కావడంతో రాబోయే త్రైమాసికంలో కొనుగోళ్లు మరింత పుంజుకుంటాయని నివేదిక అంచనా వేసింది.



మరోసారి సిమెంట్ ధరల షాక్.. అక్టోబర్‌లో 20 వరకు పెంపు?

దేశంలో సిమెంట్ ధరలు పెంచేందుకు కంపెనీలు మరోసారి సన్నద్ధమవుతున్నాయి. అక్టోబర్‌లో బస్తాపై రూ.5 నుంచి రూ.20 వరకు పెరిగే అవకాశం ఉందని సెంట్రమ్ బ్రోకింగ్ నివేదిక తెలిపింది. సెప్టెంబర్ నెలలో దేశవ్యాప్తంగా బస్తాకు సగటున రూ.7 చొప్పున సిమెంట్ ధరలు పెరిగాయని, మరోసారి ధరల సవరణ చేపట్టొచ్చిన పేర్కొంది.

సిమెంట్ ఉత్పత్తి, రవాణాలో చమురు ధరలు కీలక పాత్ర పోషిస్తాయి. ఇటీవల కాలంలో చమురు ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో కంపెనీలు ధరలు పెంచే అవకాశం ఉందని నివేదిక తెలిపింది. ఈ ఏడాది జులై, ఆగస్టు నెలల్లో స్తబ్దుగా ఉన్న సిమెంట్ ధరలు.. సెప్టెంబర్‌లో దేశవ్యాప్తంగా సగటున బస్తాకు రూ.7 చొప్పున పెరిగి రూ.356కి చేరినట్లు పేర్కొంది. దక్షిణాదిలో అత్యధికంగా బస్తాకు రూ.11 చొప్పున పెరగ్గా.. కొన్ని చోట్ల రూ.9, మరికొన్ని చోట్ల రూ.5 చొప్పున పెరిగినట్లు తెలిపింది. కంపెనీల బిల్లింగ్ రేట్లు పెరిగినప్పటికీ, డీలర్లు అమ్మకాల లక్ష్యాల కోసం పాత ధరలకే విక్రయించడం వల్ల వినియోగదారులపై ఆ భారం ఇంకా పూర్తిగా పడలేదని నివేదిక పేర్కొంది.

పెట్రోల్ బంకుల్లో డీజిల్ కొనుగోళ్లపై పరిమితులు!

సెప్టెంబర్ నెలలో వర్షాల కారణంగా కొన్నిచోట్ల నిర్మాణాలు కాస్త నెమ్మదించగా.. మరికొన్నిచోట్ల వర్షపాతం లేని కారణంగా నిర్మాణ కార్యకలాపాలు జోరందుకున్నాయి. దీంతో సిమెంట్ డిమాండ్‌కు ఢోకా ఉండదని కంపెనీలు భావిస్తున్నాయి. అయితే, అక్టోబర్ నెలకు సంబంధించి మార్కెట్ డిమాండ్ పుంజుకోవడం, ధరల పెంపునకు డీలర్ల ఆమోదంపైనే నిర్ణయం ఆధారపడి ఉంటుందని నివేదిక తెలిపింది. ఆశించిన స్థాయిలో డిమాండ్ ఉంటే బస్తాకు రూ.5-20 మేర పెరిగే అవకాశం ఉందని బ్రోకింగ్ సంస్థ అంచనా వేసింది.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం సెప్టెంబర్ 30,2026

"తత్వం" సాధించే విజయంతో మా కష్టాలన్నీ మరిచిపోతాం: యువ దర్శకుడు అర్జున్ కోలా

జన తెలంగాణ సినిమా

అర్జున్ కోలా దర్శకత్వంలో దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'తత్వం' త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో శీమకుర్తి వంశీ కృష్ణ , శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మించారు. మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లేతో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం 'తత్వం'. ఇటీవల విడుదల ఈ చిత్రం ట్రైలర్‌కు, పాటలకు అనూహ్యమైన స్పందన వచ్చింది. అక్టోబర్ 2న చిత్రం థ్రియేటికల్ విడుదలకు సిద్దమైంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ మాట్లాడుతూ " తత్వం సినిమాను ఎవరు మిస్ కాకండి. ఖచ్చితంగా అందరికి నచ్చుతుంది. పాషనేటెడ్ పీపుల్ అంతా లైఫ్ పెట్టి ఈసినిమా చేశారు. మీరు చూసి ఈ మంచి సినిమా గురించి నలుగురుకి చెప్పండి. అందరూ ఇలాంటి సినిమాను ఎంకరైజ్ చేసే బాధ్యత మీపై ఉంది. అందరూ ఈ సినిమాను ఎంతో ఇష్టపడి చేశారు. తప్పకుండా ఈ సినిమా మంచి మ్యూజికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది' అన్నారు.

దర్శకుడు అర్జున్ కోలా మాట్లాడుతూ " ఈ సినిమా సమయంలో చాలా స్ట్రగుల్స్ ఫేస్ చేశాం. మేము ఫేస్ చేసిన స్ట్రగుల్స్‌కు మళ్లీ మేము వచ్చి సినిమా విడుదల చేస్తాం అని ఎవరూ అనుకోలేదు. ఈ సినిమా ప్రమోషన్ స్టార్ట్ చేసిన సమయంలో హీరో, హీరోయిన్‌కు కారు యాక్సిడెంట్‌కు గురయ్యారు. మళ్లీ వాళ్లు కోలుకునే సరికి టైమ్ పట్టింది. అందుకే మళ్లీ డిలే అయ్యింది. ఇప్పుడు మళ్లీ ప్రమోషన్స్ స్టార్ట్ చేసి అక్టోబర్ 2న విడుదల తేది ప్రకటించాం. ఇప్పుడు సడన్ మా టైమ్‌కి దాదాపు డజను సినిమాలు విడుదలవుతున్నాయి. అయినా సరే కంటెంట్ మీద నమ్మకంతో అక్టోబర్ 2న విడుదల చేస్తున్నాం. ఒకవైపు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తూ ఈ సినిమా పనులు చూసుకుంటున్నాను. ఈ సినిమా ట్రైలర్, పాటలు చూసి అందరూ పాజిటివ్ ఆరా ఇచ్చారు. ఓ థ్రిల్లర్ మూవీకి కావాలసిన అంశాలు ఇందులో ఉన్నాయి. ప్రేక్షకులు ఇచ్చిన స్పందనతోనే ఈ సినిమాను విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. అక్టోబర్ 2న ఈ చిత్రం సక్సెస్ సెలబ్రేషన్స్‌తో కష్టాలన్నీ మరిచిపోతాం' అన్నారు.



నిర్మాత శీమకుర్తి వంశీ కృష్ణ మాట్లాడుతూ " చాలా స్ట్రగుల్స్ ఫేసి చేసి ఇక్కడికి వచ్చాం. మేము వెండితెరపై ఈ సినిమా చూసి, ఆడియన్స్ ఆదరణ చూసి ఈ కష్టాలు మరిచిపోతాం. తప్పకుండా సినిమా విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది' అన్నారు.

దినేష్ తేజ మాట్లాడుతూ " ఈ సినిమాకు జరిగిన నెగెటివ్‌లతో అన్నీ ఈ సినిమాకు దిష్టి పోయింది అనుకుంటున్నాం. మా సినిమా కంటెంట్ చాలా గట్టిది. ఈ సినిమా ప్రమోషన్ టైమ్‌లో నాకు హీరోయిన్‌కు యాక్సిడెంట్ జరిగింది. నాకు ఇది సెకండ్ లైఫ్. డే వన్ రోజు కథ విన్నప్పుడు నాలో ఎలాంటి నమ్మకం ఉందే ఈ రోజుకు అంతకు మించి ఈ చిత్రం విజయంపై విశ్వాసం ఉంది. ఆడియన్స్‌కు సినిమా తప్పకుండా నచ్చుతుంది. అందరూ నన్ను నీ ఫ్రైడే ఎప్పుడూ నీ టైమ్ ఎప్పుడూ అంటుంటారు.. తప్పకుండా ఈసినిమాతో ఆ రోజు వస్తుంది. నిజాయితీగా నా పని నేను చేసుకుంటూ మంచి సినిమాల్లో నటిస్తాను. కొత్తదనం ఉన్న సినిమాలు తెలుగు ఆడియన్స్ ఆదరిస్తుంటారు. తప్పకుండా ఈ సినిమాను కూడా అదే కోవలో విజయాన్ని ఇస్తారని అనుకుంటున్నాను. ఈ సినిమాకు కథే మా ధైర్యం, ఆడియన్సే మా బలం. ఇలాంటి సినిమాలు విజయం సాధిస్తే మా అందరిలో కూడా నమ్మకం కలుగుతుంది. ఈ సినిమా క్లైమాక్స్ అందరి మనసులను తాకుతుంది' అన్నారు.

హీరోయిన్ దష్విక మాట్లాడుతూ " తప్పకుండా ఈ సినిమా అందరికి నచ్చుతుందని, మా అందరికి మీ సపోర్ట్ ఉంటుందని అనుకుంటున్నాను అన్నారు.

తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అల్లు అర్జున్ భార్య స్నేహా రెడ్డి



జన తెలంగాణ సినిమా

స్నేహా రెడ్డి అంటే చాలామందికి ముందుగా గుర్తుకు వచ్చేది స్టార్ హీరో అల్లు అర్జున్ భార్యగానే. అయితే ఆమె తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. వ్యాపారవేత్తగా, తల్లిగా, ఫిట్‌నెస్ ప్రియురాలిగా, డిజిటల్ పర్సనాలిటీగా స్నేహా రెడ్డి తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారు. సోషల్ మీడియాలో ఆమెకు 91 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు.

స్నేహా రెడ్డి నిర్వహిస్తున్న పికాబూ (ఆఎఖఎశీశీ) స్టూడియో ఆమె వ్యాపార ప్రయాణంలో ముఖ్యమైన భాగంగా ఉంది. మరోవైపు ఫిట్‌నెస్, ఆరోగ్యంపై కూడా ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. తరచూ తన వర్కౌట్స్, యాక్టివ్ లైఫ్‌స్టైల్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. కుటుంబానికి కూడా స్నేహా రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. తన పిల్లలతో కలిసి గడిపే అందమైన క్షణాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. అలాగే ఆమె షేర్ చేసే ట్రావెల్, ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ పోస్టులకు కూడా మంచి ఆదరణ లభిస్తోంది.

అల్లు అర్జున్‌తో వివాహం కారణంగా స్నేహా రెడ్డి దేశంలోని ప్రముఖ సెలబ్రిటీ కుటుంబాల్లో ఒకటైన అల్లు కుటుంబంలో భాగమయ్యారు. అయితే కాలక్రమంలో ఆమె తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును ఏర్పరుచుకున్నారు. వ్యాపారం, కుటుంబం, ఫిట్‌నెస్, ట్రావెల్, సోషల్ మీడియా ఇలా అన్ని రంగాలను సమతూకంగా కొనసాగిస్తూ స్నేహా రెడ్డి తనకంటూ ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఆమెను అల్లు అర్జున్ భార్యగా మాత్రమే కాకుండా విజయవంతమైన వ్యాపారవేత్తగా, ప్రముఖ డిజిటల్ సెలబ్రిటీగా కూడా గుర్తిస్తున్నారు.



వివిధ భాషల్లో నటన.. నిత్య విద్యార్థిలా అనిపిస్తోంది: రాశీ ఖన్నా

దక్షిణాదితో పాటు బాలీవుడ్‌లోనూ వరుస ఆఫర్లతో బిజీగా ఉన్నారు రాశీఖన్నా . హిందీ, తమిళం, తెలుగు భాషల్లో సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇలా భిన్న భాషల్లో నటించడం అంత సులభం కాదంటున్నారు. విభిన్న భాషల యాసలు, ఉచ్చారణ నేర్చుకోవడం ఒక నిరంతర ప్రక్రియ అని తెలిపారు.తాజాగా అభిమానులతో నెట్టింట ముచ్చటించిన (ఆస్క్ మీ ఎనీథింగ్) రాశీఖన్నా.. సినిమాల కోసం తాను పడే కష్టాన్ని పంచుకున్నారు. "నిజం చెప్పాలంటే నా జీవితమంతా ఓ పరీక్ష రాస్తున్నట్లే అనిపిస్తుంది. ఈ పరీక్షకు ముగింపు ఉండదు. ఒక సినిమాకు ఒక భాష, దానికి తగ్గ యాస, ఉచ్చారణ నేర్చుకోవాలి. అది పూర్తవ్వగానే మరో భాషలో ప్రాసను పట్టుకోవాలి. ఈ పరీక్షలకు ఎప్పటికీ 'గ్రాడ్యుయేషన్ డే' ఉండదు" అని సరదాగా వ్యాఖ్యానించారు. భిన్నమైన ఇండస్ట్రీల్లో నటిస్తున్నప్పుడు పాత్రలో ఒదగాలంటే.. వీటిపై పట్టు సాధించడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం రాశీఖన్నా చేతిలో పలు క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. రాజ్ అండ్ డీకే తెరకెక్కిస్తున్న పాపులర్ వెబ్ సిరీస్ 'ఫర్జీ' రెండో సీజన్‌లో ఆమె నటిస్తున్నారు. కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్‌కు జోడీగా 'ధర్మన్' తమిళ యాక్షన్ థ్రిల్లర్‌లో నటించే అవకాశం దక్కించుకున్నారు. అలాగే బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్, విద్యాబాలన్ ప్రధాన పాత్రల్లో, అనీస్ బజ్మీ దర్శకత్వం వహిస్తున్న మరో హిందీ చిత్రంలోనూ రాశీఖన్నా కీలక పాత్ర పోషిస్తున్నారు.

ఓటీటీలోకి చిరు అడుగులు



సినిమాలు.. ఓటీటీలు అనే తేడాలేం లేవిప్పుడు. అందుకే అగ్రతారలు సైతం ఓవైపు వెండితెరపై సినిమాలతో జోరు చూపిస్తూనే.. అవకాశం దొరికినప్పుడల్లా డిజిటల్ వేదికలపైనా సందడి చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇలా ఇప్పటికే బాలకృష్ణ 'అన్‌స్టాపబుల్' షోతో, వెంకటేశ్ 'రానా నాయుడు' వెబ్‌సిరీస్‌తో ఓటీటీలోకి అడుగుపెట్టేశారు. ఇప్పుడీ బాటలోనే అగ్ర కథానాయకుడు చిరంజీవి ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లోకి తొలి అడుగు వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఆయనతో త్వరలో ఓ టాక్ షోని నిర్వహించేందుకు ఓ ప్రముఖ ఓటీటీ వేదిక ప్రయత్నిస్తోందని సమాచారం. ఇప్పటికే దీనిపై చిరుతో చర్చలు జరుగుతున్నాయని.. అతి త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముందని తెలుస్తోంది. ఇక ప్రస్తుతం చిరంజీవి - బాబీ కలయికలో రూపొందుతున్న 'కాకా' శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటుండగా.. వచ్చే సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే చిరుతో వశిష్ఠ తెరకెక్కించిన 'విశ్వంభర' కూడా విడుదలకు సిద్ధమవుతోంది.

అరుదైన అవకాశమిది!



"తొలి సినిమాలోనే నటనకు ప్రాధాన్యమున్న పాత్ర దొరకడం చాలా అరుదు. నాకు దక్కిన అలాంటి అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకున్నా" అన్నారు దష్మిక.కె. ఆమె కథానాయికగా పరిచయం అవుతున్న చిత్రం... 'తత్వం'. దినేశ్‌తేజ్ కథానాయకుడు. అర్జున్ కోల దర్శకుడు. శీమకుర్తి వంశీకృష్ణ, శ్వేత పసుపులేటి నిర్మాతలు. ఈ చిత్రం వచ్చే నెల 2న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సోమవారం దష్మిక విలేకర్లతో మాట్లాడింది.

"గ్రామీణ నేపథ్యంలో సాగే భావోద్వేగమైన కథ ఇది. మలయాళంలోనే ఇలాంటి కథలు వస్తుంటాయి. తెలుగులో ఇలాంటి కథతో సినిమా రావడం ప్రేక్షకులకూ కొత్తగా ఉంటుంది. ఒక హత్య, అందుకు కారకులు ఎవరనే అంశాలతో ముడిపడిన ఈ కథ ఆద్యంతం ఆసక్తిని రేకెత్తిస్తుంది"

ఇందులో నేను పోషించిన పాత్రలో వ్యతిరేక ఛాయలూ కనిపిస్తాయి. అయితే నటనకు ఎంతో ప్రాధాన్యమున్న ఆ పాత్ర అందరికీ నచ్చేస్తుంది. నా స్వస్థలం విశాఖపట్నం. నటన అంటే చిన్నప్పట్నుంచీ ఇష్టం. అమ్మానాన్న కోరిక మేరకు చదువు పూర్తి చేసి, ఆ తర్వాత సినిమా రంగంలోకి అడుగుపెట్టా"

గతంలో విజయ్ దేవరకొండతో కలిసి ఓ వాణిజ్య ప్రకటనలో నటించా. ప్రేమకథలతో సహా నాకు అన్ని రకాల కథల్లో నటించాలని ఉంది. తమిళం నుంచి ఓ అవకాశం వచ్చింది. నవంబరులో ఆ చిత్రం మొదలవుతుంది" అన్నారు.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775